PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 289 | విజయవాడ, శనివారం 25 మే 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 25 May 2024 | Rs

అటకెక్కిన ఆధునీకరణ..!

- గోదావరి డెల్టాల పనులకు తిలోదకాలు
- ప్రణాళికలు సిద్ధం చేసినా అనుమతివ్వని ప్రభుత్వం

2

ఫైనల్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్

- రాజస్థాన్‌పై 36 పరుగుల తేడాతో గెలుపు

8

ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు

ఉక్కు కార్మికులపై

విద్యుత్ భారం

- యూనిట్ ఛార్జీ 50 పైసల నుంచి రూ.ఎనిమిదికి పెంపు
- స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ కార్మికులపై విద్యుత్ ఛార్జీల భారం మోపుతూ యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌పై కార్మికులు భగ్గుమన్నారు. 1984 నుంచి ఉక్కు కర్మాగారంలోని పవర్ ప్లాంట్ విద్యుతు ఉత్పత్తితో యూనిట్‌కు 50 పైసలు వసూలు చేస్తున్న యాజమాన్యం ఈ నెల 23న జారీచేసిన సర్క్యులర్ నెం.24/టిఎ/ఎల్‌అండ్ఇ/62లో రూ. ఎనిమిది వసూలు చేస్తామని పేర్కొనడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్మికులు, ఉద్యోగులకు జీతాలు సక్రమంగా ఇవ్వని యాజమాన్యం గోరుచుట్టుపై రోకలిపోటు మాదిరి విద్యుత్ ఛార్జీల భారాలను మోపడంపై స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట శుక్రవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. సర్క్యులర్‌ను తక్షణం ఉపసంహరించుకోవాలంటూ నినాదాలు చేశారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు చేపట్టారు. జివిఎంసి ఉక్కునగరం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ.. గతంలో జరిగిన విద్యుత్ ఉద్యమాలకు ప్రభుత్వాలే తలకిందులయ్యాయని గుర్తు చేశారు. విశాఖలోని ఏ పరిశ్రమ టౌన్‌షిప్‌లలో లేని విధంగా స్టీల్ యాజ మాన్యం ఉక్కు కార్మికులపై విద్యుత్ భారాలను మోపుతోందని విమర్శించారు. ఇటువంటి అనాలోచిత చర్యలను ఉపసంహరించుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ.. 50 పైసలుగా ఉన్న యూనిట్ విద్యుత్ ఛార్జీలను రూ. ఎనిమిది పెంచడం దుర్మార్గమన్నారు. 35, 56 గజాలలో నివసిస్తున్న కార్మికులపై ఇంతటి భారాలా? అని ప్రశ్నించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్, యు.రామస్వామి మాట్లాడుతూ.. కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా, నూతన వేతనాలు అమలు చేయకుం డా, పూర్తిస్థాయిలో ఉక్కు ఉత్పత్తి చేయకుండా కార్మికుల సౌకర్యాలపై యాజమాన్యం అనుసరిస్తోన్న మొండి వైఖరిని పోరాటాలతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. యాజమాన్యం అనుసరిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానాలకు వత్తాసు పలుకుతున్న గుర్తింపు యూనియన్ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. సిఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి డి.సురేష్ బాబు మాట్లాడుతూ.. ఉక్కు కార్మికులపై భారాలు మోపడం దారుణమన్నారు. అనంతరం స్టీల్‌ప్లాంట్ సిఎండి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, గంగాధర్, పుల్లారావు, మరిడయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బిఎన్.మధుసూదన్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల

స్వప్నం సాకారమయ్యేనా?

ఐదింటికి అనుమతి కోసం ఎన్ఎంసికి లేఖ • అరకొర నిధులతో పనుల పూర్తికి ఇబ్బందులు

రాష్ట్రంలో మరో ఐదు వైద్య కళాశాలల ప్రారంభానికి ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. పాడేరు, పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లిలో నిర్మించిన వైద్య కళాశాలల్లో ఈ ఏడాది నుండే తరగతుల ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి - గతంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)కు లేఖ రాసింది. మరో ఒకటి, రెండు నెలల్లో నిపుణుల బృందం ఈ కళాశాలల తనిఖీకి రానుందని సమాచారం. దీంతో ఈ కళాశాలల్లో అవసరమైన వసతులను పూర్తిచేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రభుత్వం చేపడుతోంది. దీనిలో భాగంగా బోధన, బోధనేతర సిబ్బంది నియమాకాలను చేపట్టింది. అయితే, వైద్య కళాశాలలకు అత్యంత కీలకమైన మౌలిక వసతులు నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదు. పాడేరు మినహా మిగిలిన చోట్ల అంతంతమాత్రంగానే ఈ పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో నిధులు విడుదల కాకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఎంసిఐ బృందం వచ్చేలోపల పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామని అధికారులు చెబుతున్నా, నిధులతో కూడుకున్న సమస్య కావడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, మొదటి సంవత్సరం విద్యాబోధనకు అవసరమైన వసతులను పూర్తిచేసి, మిగిలిన వాటిని మరింత సమయాన్ని కోరే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీనికి ఎన్ఎంసి నుండి కూడా అభ్యంతరం ఉండే అవకాశం లేదని అంటున్నారు.

ప్రకాశం జిల్లా మార్కాపురం మెడికల్ కళాశాలలో సిద్ధంగా ఉంచిన బెడ్లు

ప్రజాశక్తి - యంత్రాంగం

మార్కాపురం మెడికల్ కళాశాల నిర్మాణ పనులు దాదాపు 50 శాతం పూర్తయాయి. మరో ఏడాదిలో పూర్తిస్థాయి నిర్మాణం పూర్తవుతుందని చెబుతున్నారు. నిర్వహణలో భాగంగా మార్కాపురంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను ప్రభుత్వ సర్వజన వైద్యశాలగా మార్చడం జరిగింది. అందుకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపరిచారు. కొందరు డాక్టర్ల నియమించారు. గుండె, ఇతర ముఖ్యమైన విభాగాలకు చెందిన వైద్యుల నియామకం ఇంకా జరగాల్సి ఉంది. రాయవరం వద్ద నిర్మిస్తున్న కళాశాల భవనాలు పూర్తయ్యేలోగా పాత ఆస్పత్రి ప్రాంగణంలో కల్పించిన వసతుల తో మెడికల్ కళాశాలను నిర్వహిస్తామని చెబుతున్నారు. దీనికి సంబంధించి 60 మంది సిబ్బందిని వివిధ విభాగాల్లో ఇప్పటికే నియమించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజమునార్ 'ప్రజాశక్తి'కి తెలిపారు.

మరో రెండు నెలల్లో 'ఆదోని'లో పనులు

ఆదోనిలో వైద్యకళాశాల పనులు ఇంకా పూర్తికాలేదు. ప్రాధాన్యత ప్రాతిపదికన మరో రెండు నెలల్లో (జులై నెలాఖరుకు) పనులను పూర్తిచేస్తామని అధికారులు అంటున్నారు. 450 పడకల సామర్థ్యంతో, 475 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ కళాశాల నిర్మాణ పనుల్లో ఇప్పటి వరకు ఒక బ్లాకులో మూడు ఫ్లోర్లు శ్లాబ్ వరకు పనులు అయ్యాయి. బాలికల హాస్టల్ ఆరు ఫ్లోర్లు, బాలుర హాస్టల్ రెండు ఫోర్లు శ్లాబ్ పనులు పూర్తయ్యాయి. కిచెన్ పనులు ఇంకా బేస్‌మెంట్ స్థాయిలోనే ఉన్నాయి. అత్యవసర విభాగం, ఇఎస్ఎస్ 1, 2 పనులు కూడా ఇంకా బేస్‌మెంట్ మిగతా 2లో



పాడేరులో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల

పాడేరు కళాశాల పనులు చకచకా

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రూ.500 కోట్లతో తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. తొలి సంవత్సరం పురుష విద్యార్థుల కోసం 120 గదులు, విద్యార్థినుల కోసం 135 గదులను, హాస్టల్ భవనాలను, డైనింగ్ రూమ్స్‌ను సిద్ధం చేశారు. తరగతుల కోసం నాలుగు లెక్చర్ హాల్స్ పూర్తయ్యాయి. అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల కోసం మూడు ల్యాబ్‌లు నిర్మాణమయ్యాయి. కళాశాల, ఆసుపత్రి సిబ్బంది కోసం డబుల్ బెడ్ రూమ్ ప్లాట్స్ 20, ట్రిపుల్ బెడ్‌రూమ్ ప్లాట్స్ 8 చొప్పున నిర్మించారు. సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల కోసం 50 సింగల్ రూమ్ క్వార్టర్లు, వర్కింగ్ నర్సుల కోసం 35 సింగిల్ రూమ్ క్వార్టర్లు నిర్మాణం పూర్తి చేశారు. సిబ్బంది, డాక్టర్ల వసతితోపాటు మొదటి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన ఈ భవనాలకు సంబంధించి ప్రస్తుతం టైల్స్ వర్క్, ఎలక్ట్రికల్ వర్క్ వంటి పనులు చివరి దశలో ఉన్నాయి. ఫ్యాకల్టీ నియామకం కూడా 75 శాతం వరకూ పూర్తయిందని ఈ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హేమలతాదేవి 'ప్రజాశక్తి'కి తెలిపారు. అలాగే వైద్య కళాశాలలో తరగతుల నిర్వహణకు అవసరమైన పరికరాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. వైద్య కళాశాలకు అటాచ్డ్ ఆసుపత్రిని 425 పడకలతో సిద్ధం చేసినట్లు చెప్పారు.

అనుమతులన్నీ వస్తే ఆగస్టు నాటికి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ తరగతులు ప్రారంభిస్తామని తెలిపారు. కళాశాలలో ప్రస్తుతం ప్రొఫెసర్లు 17 మంది అవసరంకాగా, 8 మంది ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు 27 మందికిగాను 16 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 42కిగాను 32 మంది, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు 58కిగాను ముగ్గురు ఉన్నారు. జూనియర్ రెసిడెంట్లు/ ట్యూటర్లు 23 పోస్టులకుగాను ఒక్కటీ భర్తీ కాలేదు. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామనున్నారు.

విశాఖకు

సైబర్ నేరాల బాధితులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

దళారుల మాటలు నమ్మి ఉపాధి కోసం కంబోడియాకు వెళ్లి సైబర్ నేరగాళ్ల చేతుల్లో చిక్కుకుపోయిన రాష్ట్రానికి చెందిన 27 మంది యువకులు విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ చొరవతో శుక్రవారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. సాయంత్రం రెండు వేర్వేరు విమానాల్లో వారంతా విశాఖకు చేరుకోగా.. నగర పోలీస్ కమిషనర్ వారికి స్వాగతం పలికారు. వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో రవిశంకర్ మాట్లాడుతూ విదేశాల్లో ఉద్యోగాలంటూ యువతను కంబోడియాకు తీసుకెళ్లి పాస్‌పోర్ట్‌లు స్వాధీనం చేసుకుని, ఆహారం అందించకుండా, పాయింట్ బ్లాక్ రేంజ్‌లో తుపాకులు పెట్టి భారతదేశంపై సైబర్ దాడి చేయాలని తీవ్ర ఒత్తిడి పెట్టారన్నారు. మాట వినని వారిపై భౌతికదాడులకు సైతం పాల్పడ్డారని తెలిపారు. భారత్‌పై సైబర్ దాడి చేసేందుకు శిక్షణ ఇచ్చారని చెప్పారు. వీరిని విదేశాలకు పంపించిన ఏజెంట్లపై నిఘా పెట్టామని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని కూడా దేశానికి రప్పించేందుకు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇప్పటికే మాట్లాడామని తెలిపారు.

కంబోడియా నుంచి వచ్చిన వారితో విశాఖ పోలీసు కమిషనర్ రవిశంకర్

టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ

తొలిరోజు ప్రశాంతం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు తొలిరోజైన శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. పదో తరగతి విద్యార్థులకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు 676 పరీక్ష కేంద్రాల్లో ప్రథమ భాష పేపర్ పరీక్ష జరిగింది. ఈ పేపర్‌కు 51,060 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 22,654 (44.37 శాతం) మంది హాజరయ్యారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1కు 87,700 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వీరిలో 82,078 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరిగిన ద్వితీయ సంవత్సరం ద్వితీయ భాష పేపర్-2కు 13,749 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 12,305 మంది హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 861 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు జరిగాయి.

అదానీ బొగ్గు కుంభకోణం కేసు

సత్వర విచారణకు డిమాండ్

- భారత ప్రధాన న్యాయమూర్తికి 21 అంతర్జాతీయ సంస్థల లేఖ

న్యూఢిల్లీ: అదానీ బొగ్గు దిగుమతుల కుంభకోణం కేసుపై సత్వరమే విచారణ జరిపించాలని 21 అంతర్జాతీయ సంస్థలు భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌ను కోరాయి. ఈ మేరకు ఆ సంస్థలు సుప్రీం చీఫ్ జస్టిస్‌కు శుక్రవారం సంయుక్తంగా ఒక లేఖ రాశాయి. ఇండోనేషియా బొగ్గు దిగుమతులకు సంబంధించి అదానీ గ్రూప్ సంస్థలపై విచారణ జరిపి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ దాఖలు చేసిన కేసు పెండింగ్‌లో ఉందని, దానిని త్వరగా పరిష్కరించాలని 21 అంతర్జాతీయ సంస్థలు సిజెఐను అభ్యర్థించాయి. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్) నివేదిక ఆధారంగా ఫైనాన్షియల్ టైమ్స్‌తో సహా మరికొన్ని జాతీయ పత్రికలు ఈ స్కామ్‌పై పలు కథనాలను ఇప్పటికే ప్రచురించాయి. 2014లో ఇండోనేషియా నుంచి నాసిరకం బొగ్గును దిగుమతి చేసుకుని, ఇక్కడ దానిని మూడు రెట్లు అధిక ధరకు అదానీ గ్రూపు విక్రయించింది. సుమారు రూ.30 వేల కోట్ల అదనపు లాభాన్ని ఆర్జించినట్లు అదానీ గ్రూపు ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఈ కేసును త్వరగా విచారించాలని సిజెఐని అభ్యర్థించిన సంస్థల్లో ఆస్ట్రేలియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ జస్టిస్, బ్యాంక్‌ట్రాక్, బాబ్ బ్రౌన్ ఫౌండేషన్, కల్చర్ అన్‌స్టెయిన్డ్, ఎకో, ఎక్స్‌టింక్షన్ రెబెల్లియన్, ఫ్రెండ్స్ ఆఫ్ ది ఎర్త్ ఆస్ట్రేలియా, లండన్ మైనింగ్ నెట్‌వర్క్, మాకే కన్జర్వేషన్ గ్రూప్, మార్కెట్ ఫోర్సెస్, మనీ రెబెల్లియన్, మూవ్ బియాండ్ కోల్, సీనియర్స్ ఫర్ క్లైమేట్ యాక్షన్ నౌ, స్టాండ్ ఎర్త్, స్టాప్ అదానీ, సన్‌రైజ్ మూవ్‌మెంట్, టిప్పింగ్ పాయింట్, టాక్సిక్ బాండ్స్, ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ ఆస్ట్రేలియా, డబ్ల్యు అండ్ జె నగానా యార్‌బైన్ కల్చరల్ కస్టోడియన్స్, క్వీన్స్‌లాండ్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఉన్నాయి. ఈ స్కామ్‌పై తాము అధికారంలోకి రాగానే జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ చేస్తామని కాంగ్రెస్ ఇప్పటికే హామీ ఇచ్చింది. అలాగే, బొగ్గు దిగుమతుల విషయంలో అదానీ గ్రూప్‌పై విచారణను పున:ప్రారంభించాలన్న తన వైఖరిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ గతంలోనే అఫిడవిట్‌లో పునరుద్ఘాటించింది. 2011, 2015 మధ్య ఇండోనేషియా నుండి బొగ్గు దిగుమతులపై 2016లో మార్చిలోనే అదానీ గ్రూప్ కంపెనీలపై విచారణను ప్రారంభించింది.

రఫాపై దాడులు ఆపండి

- ఇజ్రాయిల్‌కు ఐసిజె ఆదేశం

హేగ్: రఫాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న నరహంతక దాడులకు తక్షణమే నిలిపివేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) ఆదేశించింది. నగరంలో మానవతా పరిస్థితి మరింత దిగజారక ముందే దాడులను అరికట్టాలని కోర్టు రూలింగ్ ఇచ్చింది. గాజాలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని కోరుతూ దక్షిణాఫ్రికా దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. పౌర మరణాలను నివారించేందుకే ముందుగా ఖాళీచేయాలని ఆదేశించామని ఇజ్రాయిల్ మిలిటరీ చేసిన వాదన నమ్మశక్యంగా లేదని కోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాన్ని ఐసిజె చీఫ్ నవాఫ్ సలామ్ చదివి వినిపించారు. ఇజ్రాయిల్ తక్షణమే రఫాలో తన మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలని, ఇతరత్రా మార్గాల్లో దాడులు చేయరాదని కోర్టు ఆదేశించింది. ఇజ్రాయిల్ ఈ పని చేయకపోతే రఫాలో పౌర జీవనం మొత్తం నాశనమైపోతుందని హెచ్చరించింది. కోర్టు గత మార్చిలో జారీ చేసిన ఆదేశాన్ని ఇజ్రాయిల్ బేఖాతరు చేసింది. ఐసిజె రూలింగ్‌కు ఏ దేశమైనా చట్టపరంగా బద్ధురాలై ఉండాలి. అయితే, దీనిని అమలు చేసి తీరాల్సిందేనని కోర్టు బలవంతపెట్టలేదని ఇజ్రాయిల్ ప్రతినిధి అన్నారు. ఇజ్రాయిల్ తన పౌరులను కాపాడుకోకుం డా ఈ భూమండలం మీద ఏ శక్తి అడ్డుకోజాలదని హూంకరించారు.

కేంద్ర సాయుధ

బలగాల ఏకీకృతం

- సిపిఎఫ్ విలీనానికి యోచన
- సూచన ప్రాయంగా వెల్లడించిన అజిత్ దోవల్

న్యూఢిల్లీ : ఇప్పటికే అగ్నివీర్ పథకాన్ని తీసుకొచ్చి ఆర్మీలో అనిశ్చితిని, యువ సైనికుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర సాయుధ బలగాలన్నిటిని ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చి, పూర్తిగా తన చెప్పు చేతల్లో పెట్టుకునేందుకు పథక రచన చేస్తోంది. దీనిలో భాగంగానే కేంద్ర సాయుధ బలగాలు (సిపిఎఫ్)ను విలీనం చేసేందుకు జోరుగా పావులు కదుపుతోంది. జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఎ) అజిత్ దోవల్ శుక్రవారం సూచన ప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. జాయింట్ థియేటర్ కమాండ్ ఆధారంగా సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్సెస్ (సిపిఎఫ్)ను విలీనం చేయాలనే ఆలోచన ఉన్నట్లు చెప్పారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) ఇన్వెస్టిచర్ వేడుక, రుస్తమ్ జీ స్మారక ఉపన్యాసంలో మాట్లాడుతూ అజిత్ దోవల్ ఈ విషయాన్ని తెలిపారు. సిపిఎఫ్‌లు లేదా పారామిలిటరీలో 'సమైక్యత' అవసరమని అన్నారు. ఇలాంటి చర్యతో డబ్బు ఆదా చేయడం మాత్రమే కాకుండా యుద్ధం లేదా శాంతి సమయల్లో మొహరింపుల్లో ఏకీకృతను ఇది తీసుకుని వస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎ హోదాలో ఈ విషయాన్ని తాను చెప్పడం లేదని, ఒక పోలీస్ అధికారిగానే ఈ సూచన చేస్తున్నానని ధోవల్ పేర్కొన్నారు. 'సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్స్, సిపిఎఫ్‌ల్లో విలీనం గురించి మనం ఆలోచించాలి. మేం ఇప్పుడు ఎంతో శక్తివంతంగా ఉన్నాం. ప్రొక్యూర్‌మెంట్, కమ్యూనికేషన్, ట్రైనింగ్, ప్రామాణీకరణ వంటి అనేక విషయాల్లో మనం ఒకే రకమైన ఇంటర్-మింగింగ్ విధులను నిర్వహిస్తున్నాం. అయితే వేరువేరుగా ఈ పనులన్నీ చేస్తున్నాం. జాయింట్ థియేటర్ కమాండ్‌ను సైన్యంలో అమలు చేయడం చాలా కష్టం. ఎందుకంటే వాయుసేనకు చెందిన అధికారి ఆర్మీ, నౌక దళానికి చెందిన బృందాలను కూడా నియంత్రించాలంటే చాలా కష్టం. ఎందుకంటే వారి పరికరాలు, వ్యూహాలు, ఆదేశాలు, నియంత్ర వ్యవస్థలు వేరువేరుగా ఉంటాయి' అని ధోవల్ అన్నారు.

అయితే సిపిఎఫ్‌లో విధులు ఒకే విధంగా ఉంటాయని చెప్పారు. అలాగే, 'యుద్ధం లేదా శాంతి సమయాల్లో మన అవసరాలు ఎలా మిగతా 2లో

6 వరకు మాచర్లకు వెళ్లొద్దు

- ఎమ్మెల్యే పిన్నెల్లికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జూన్ 6వ తేదీ వరకు మాచర్లకు వెళ్లొద్దని హైకోర్టు ఆదేశించింది. అలాగే తాడిపత్రికి కూడా వెళ్లకూడదని టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డికి ఆదేశించింది. పిన్నెల్లి, అస్మిత్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు శుక్రవారం జారీ చేసింది. పిన్నెల్లి కదలికలపై ఆంక్షలు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు మాచర్లకు వెళ్లొద్దని ఆదేశించింది. నరసరావుపేట కౌంటింగ్ కేంద్రానికి వెళ్లొచ్చని స్పష్టం చేసింది. జూన్ 6 వరకు లోక్‌సభ నియోజకవర్గ కేంద్రంలోనే ఉండాలని చెప్పింది. కేసు గురించి మీడియాతో మాట్లాడొద్దని, సాక్షులతో మాట్లాడే ప్రయత్నం చేయొద్దని తెలిపింది. పిన్నెల్లి కదలికలపై పూర్తిస్థాయి నిఘా ఉంచాలన్న ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు సిఇఒ... పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం చేసిన కేసులో ఎ-1 నిందితుడిగా ఉన్న పిన్నెల్లిపై జూన్ 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

ప్రభుత్వమే డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలి

- ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్

వ్యవసాయ కార్మికుల కోసం

దేశవ్యాప్త ఉద్యమాలు

- సంఘం అఖిల భారత సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్

3

రాజ్యాంగానికి, రాష్ట్రానికి ద్రోహం చేసిన మనువాద బిజెపి కేంద్రంలో అధికారానికి రాకూడదు!

ఎన్‌డిఎ నుండి టిడిపి, జనసేన బయటకు రావాలి, వైయస్ఆర్‌సిపి ఎన్‌డిఎలో చేరకూడదు!

రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి, ఇతర హక్కులకై ప్రాంతీయ పార్టీలు 'ఇండియా'ను బలపరచాలి!

మేలుకో ఆంధ్రప్రదేశ్ (పౌరసంఘాల వేదిక)
79012 86396, 9603294465, 9490188935

ఎపి సెట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఎపి సెట్ 2024 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలను ఎపిసెట్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు సెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య జిఎంజె.రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ...పరీక్షకు మెత్తం 30448 మంది హాజరవ్వగా 2444 మంది అర్హత సాధించారన్నారు. అర్హత సాధించిన విద్యార్థులు స్కోర్ కార్డ్ తదితర వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తిచేసి విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ పరీక్షను ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహించింది.

పిన్నెల్లి కేసు తీర్పుపై పునారాలోచించాలి

- ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-తిరుమల

పిన్నెల్లి కేసులో కోర్టు ఆదేశాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని టిడిపి మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. పిన్నెల్లిని అరెస్ట్ చేయడంలో పోలీసులు కాలక్షేపం చేశారని విమర్శించారు. ఇవిఎంలు పగలగొట్టిన వ్యక్తికి కోర్టులు ఎలా రక్షణ కల్పించాయని ప్రశ్నించారు. ఉన్నత న్యాయస్థానాలు ఈ తీర్పుపై పునారాలోచించాలని కోరారు. పిన్నెల్లిని అరెస్ట్ చేసి జైలుకు పంపితేనే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని అన్నారు.

యుటిఎఫ్ నాయకులు మహబూబ్ అలీ గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గుండెపోటుతో తెలంగాణ యుటిఎఫ్ ఆడిట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మహబూబ్ అలీ మృతి చెందారు. మహబూబ్ అలీ కూతురు పెళ్లి పనుల్లో హైదరాబాద్‌లో ఉండగా తీవ్రమైన గుండెపోటు రావడంతో అకస్మాత్తుగా మృతి చెందారు. అలీ అంత్యక్రియలు ఖమ్మం నగరంలో శనివారం జరగనున్నాయి. కాగా, ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని ఎం వెంకటాయపాలెం ప్రభుత్వ పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. అంత్యక్రియలకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, పలువురు యుటిఎఫ్, సిపిఎం నాయకులు హాజరుకానున్నట్టు యుటిఎఫ్ నాయకులు నరసింహారావు తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

చేనేత కార్మికుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మరమగ్గాల ద్వారా నేసిన చీరలు అమ్ముడుపోక మనస్తాపంతో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని మారుతీనగర్‌కు చెందిన వరప్రసాద్ (30) కుటుంబ పోషణ నిమిత్తం ధర్మవరంలో మరమగ్గాలను ఏర్పాటు చేశారు. నేసిన చీరలను ఎవ్వరూ కొనకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యేవారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం గుట్టకిందపల్లి రైల్వేట్రాక్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. రైలు పట్టాల వద్ద పడి ఉన్న మృతదేహాన్ని రైల్వే కీమెన్ చూసి పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని వద్ద ఉన్న ఆధారాల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలియజేశారు.

మాణిక్యాలరావుకు చంద్రబాబు పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నోముల మాణిక్యాలరావును టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం ఫోన్‌లో పరామర్శించారు. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం కండ్లగుంట గ్రామానికి చెందిన మాణిక్యాలరావు, ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 114 బూత్‌లో టిడిపి ఏజెంటుగా కూర్చోగా, అదే బూత్‌లో రిగ్గింగ్ చేసేందుకు ప్రయత్నించిన మాచర్ల ఎమ్మెల్యే సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని అడ్డుకున్నారని టిడిపి పేర్కొంది. దీంతో తన అనుచరులతో వెంకటరామిరెడ్డి... మాణిక్యాలరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడినట్లు తెలిపింది. ప్రాణభయంతో మాణిక్యాలరావు హైదరాబాద్‌లో తలదాచుకున్నారని పేర్కొంది. ఆయనకు చంద్రబాబు ఫోన్ చేసి మాట్లాడారు.

అటకెక్కిన ఆధునీకరణ..!

- గోదావరి డెల్టాల పనులకు తిలోదకాలు
- ప్రణాళికలు సిద్ధం చేసినా అనుమతివ్వని ప్రభుత్వం
- మెరకదేరి ప్రతియేటా పంట నష్టం

పూడికతీతకు నోచుకోని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలోని తాడిపూడి కాలువ

ప్రజాశక్తి - ఏలూరు, రాజమహేంద్రవరం ప్రతినిధులు

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో డెల్టా ఆధునీకరణ, కాలువ పనులను ప్రభుత్వం అటకెక్కించింది. తూడు, గుర్రపు డెక్కను తొలగించడంతో పాటు కాల్వలు, లాకుల నిర్వహణపై దృష్టి సారించడం లేదు. దీంతో ప్రతిఏటా మెరకదేరి వేల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి. ఆధునీకరణ, కాలువలకు సంబంధించి ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపినా అనుమతులు రావడం లేదు. మరోవైపు గతంలో చేసిన పనులకు డబ్బులు చెల్లించకపోవడంతో కాంట్రాకర్లు ముందుకు రావడం లేదు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 5.29 లక్షల ఎకరాల్లో డెల్టా ఆయకట్టు ఉంది. గోదావరి నుంచి 11 ప్రధాన కాలువలు, 300కు పైగా ఉప కాలువల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతోంది. 2007లో అప్పటి ప్రభుత్వం డెల్టా ఆధునీకరణ పనులకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు రూ.1,464 కోట్లు కేటాయించింది. ఇందులో రూ.800 కోట్ల మేర పనులు చేశారు. అయితే పనులు చేసి దశాబ్దన్నర కాలం గడిచిపోవడంతో కాలువల్లో గుర్రపుడెక్క, తూడు, కర్రనాచు పేరుకుపోయింది. వైసిపి ప్రభుత్వంలో డెల్టా ఆధునికీకరణ కోసం ప్రతి ఏడాది ప్రతిపాదనలు పంపినా అధికారుల నుంచి అనుమతులు రావడం లేదు. ఈ ఏడాది కూడా రూ.350 కోట్ల పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపినా అనుమతులు రాలేదు. ఆధునీకరణ పనులపై జిల్లా ఇరిగేషన్ అధికారి రవిబాబును వివరణ కోరగా ఈ ఏడాది డెల్టా ఆధునీకరణ పనులేవీ జరగడం లేదని సమాధానమిచ్చారు.

చివరి ఆయకట్టుకు అందని నీరు

కాలువలు మెరకదేరిపోవడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. వర్షాకాలంలో కాలువలు పొంగిపొర్లడంతో అన్నదాతలు పంటలు నష్టపోతున్నారు. 2022-23లో అమలాపురం రూరల్, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల్లో రైతులు క్రాఫ్ హాలిడేను ప్రకటించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. గతంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో క్లోజర్ పనుల నిర్వహణకు కాంట్రాక్టర్లు ఎవ్వరూ ముందుకు రావడం రాలేదు.

ప్రతి ఏడాది ముంపే

ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ నుంచి తూర్పు డెల్టాలో 268.6 కిలోమీటర్లు, మధ్య డెల్టాలో 226.83 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువలు ఉన్నాయి. క్లోజర్ పనులకు సంబంధించి తూర్పు, మధ్య డెల్టాకు దాదాపు రూ.30 కోట్లు అవసరమని, వెంటనే పనులకు అనుమతి ఇవ్వాలని జనవరిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులు కోరినా అనుమతులు రాలేదు. గత ఏడాది ఖరీఫ్‌లో తుపాను నేపథ్యంలో డ్రెయిన్ల పూడికతీత జరగకపోవడంతో కోనసీమ జిల్లాలోని తాళ్లరేవు, ముమ్మిడివరం, రాజోలు, రామచంద్రపురం, అల్లవరం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన, అమలాపురం రూరల్ మండలాల్లో సుమారు 40వేల ఎకరాల్లో పొలాలు ముంపునకు గురయ్యాయి.

అనుమతులు రాగానే పనులు

ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే గోదావరి డెల్టాలో కాల్వల నిర్వహణ పనులు చేపడతాం. రూ.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉంది.

- జి. శ్రీనివాసరావు, ఎస్ఇ, నీటిపారుదల శాఖ తూ.గో జిల్లా

ఐఎఎస్‌ల ఎంపిక ఇంటర్వ్యూలు నిబంధనలకు విరుద్ధం

యుపిఎస్‌సి ఛైర్మన్‌కు చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర కేడర్ అధికారులను ఐఎఎస్‌లుగా ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ప్రతిపాదనలు పంపడం నిబంధనలకు విరుద్ధమని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) ఛైర్మన్ మనోజ్ సోనికి శుక్రవారం లేఖ రాశారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలున్నాయని, అందువల్ల ఉద్యోగోన్నతులు చేపట్టడం సరైన నిర్ణయం కాదని తెలిపారు. హడావుడిగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టారని వివరించారు. మొండితనంతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లే అని పేర్కొన్నారు. ఈ ఉద్యోగోన్నతులు జాబితాలో ఉన్నవారు కేవలం ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నవారేనని వివరించారు. జాబితా కూడా నిబంధనల ప్రకారం రూపొందించలేదని పేర్కొన్నారు. సరైన విధానాలు అనుసరించకుండా ఉద్యోగోన్నతులు కట్టబెట్టేందుకు జాబితాను రూపొందించారని తెలిపారు. పారదర్శకత లేకుండా రూపొందించిన జాబితాను పున:పరిశీలించాలని, ఉద్యోగోన్నతుల అంశాన్ని జూన్ 7 తర్వాత చేపట్టేలా చూడాలని కోరారు. మనోజ్ సోనితో పాటు పర్సనల్ అండ్ ట్రైనింగ్ కార్యదర్శి, కేంద్ర ఎన్నికల సంఘాలకు కూడా లేఖ కాపీలను చంద్రబాబు పంపారు.

ఎసిఎ అంబుడ్స్‌మన్, ఎథిక్స్ ఆఫీసరుగా జస్టిస్ ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి-అమరావతి

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) అంబుడ్స్‌మన్‌గా రాష్ట్ర హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ చాగరి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. ఎసిఎ ఎథిక్స్ ఆఫీసరుగా కూడా ఆయన ఉంటారు. ఏడాదిపాటు ఆ పదవులను స్వతంత్రంగా నిర్వహిస్తారు. జస్టిస్ చాగరి సేవలను వినియోగించుకోవాలని ఇటీవల ఎసిఎ కార్యవర్గం తీర్మానం చేసింది. ఇందుకు జస్టిస్ చాగరి సమ్మతిని తెలియజేశారు.

సెమీస్‌కు సింధు

- క్వార్టర్స్‌లో ఓడిన అస్మిత
- మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ

కౌలాలంపూర్: మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి పివి సింధు ప్రవేశించగా.. అస్మిత చాలీహా పోరాటం క్వార్టర్‌ఫైనల్లో ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో పివి సింధు 21-13, 14-21, 21-12తో యుహాన్(చైనా)పై పోరాడి నెగ్గింది. మరో పోటీలో అస్మిత చాలీహా 10-21, 15-21తో జంగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. పురుషుల సింగిల్స్ ప్రి క్వార్టర్స్‌లో కిరణ్ జార్జి ఓటమిపాలవ్వగా.. ఈ టోర్నమెంట్‌లో సెమీస్‌కు చేరిన ఏకైక షట్లర్ సింధు మాత్రమే. మూడుసెట్ల హోరాహోరీ పోరులో భాగంగా సింధు తొలి సెట్‌ను సునాయాసంగా నెగ్గింది. ఇక రెండో సెట్‌లో ఏమాత్రం ప్రతిభ కనబర్చక ఓటమిపాలైంది. దీంతో నిర్ణయాత్మక మూడో గేమ్‌లో సింధు పుంజుకొని మ్యాచ్‌ను ముగించింది.

ఇసిని కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల లెక్కింపుపై ఎన్నికల కమిషన్‌ను టిడిపి నేతలు కలిశారు. రాష్ట్ర అదనపు ఎన్నికల ప్రధాన అధికార హరీంద్ర గుప్తాను ఆ పార్టీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, పల్లె రఘునాథరెడ్డి తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుల్లో తప్పులు రాకుండా చూడాలని కోరారు. కౌంటింగ్ ఏజెంట్లకు, రాజకీయ పార్టీ అభ్యర్థులకు ప్రత్యేక ఎన్‌క్లోజర్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని అన్నారు. అల్లర్లు సృష్టించి సజావుగా కౌంటింగ్ జరగకుండా ఉండేందుకు, ఏజెంట్లను కిడ్నాప్ చేసి గందరగోళం సృష్టించేందుకు వైసిపి కుట్ర పన్నిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎఎస్ రామకృష్ణ, సుధాకర్ రెడ్డి, మన్నవ సుబ్బారావు, ఎస్‌పి సాహెబ్, అఖిల్, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాల ఏకీకృతం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నా. మనం 30 బెటాలియన్ల సిఎపిఎఫ్‌లను మొహరించాలి. సరిహద్దుల్లో ఒకవేళ బిఎస్‌ఎఫ్ అందుబాటులో లేకపోతే, సిఆర్‌పిఎఫ్‌లు కూడా ఈ విధులను నిర్వహించాలి. ఎందుకంటే వారు సుశిక్షితులు. వారి పరికారాలు, కమ్యూనికేషన్ వస్తువులు ఒక విధంగా ఉంటాయి. ఒక బృందంలో కొంతమంది సిఆర్‌పిఎఫ్, కొంతమంది బిఎస్‌ఎఫ్ సిబ్బంది ఉన్నా ఫరవాలేదు. వారు కలిసిపోగలరు' అని ధోవల్ తెలిపారు. అలాగే దేశంలో భారీ సంఘటన జరినప్పుడు మనం అంతర్గత భద్రత కోసం బిఎస్‌ఎఫ్ మొహరించడం గురించి ఆలోచించాలి' అని కూడా ధోవల్ చెప్పారు. సిఎపిఎఫ్‌ను విలీనం చేయాలనే సూచనపై పలువురు మండిపడుతున్నారు. ఇది సైన్యంపై నిరంకుశత్వానికి దారి తీస్తుందని, సైన్యంలో నిష్పాక్షితను దూరం చేస్తుందని విమర్శిస్తున్నారు. కాగా, సుమారు పది లక్షల మంది సిబ్బంది ఉన్న సిఎపిఎఫ్‌ల్లో బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్, ఐటిబిపి, సిఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎస్‌బి, అస్సాం రైఫిల్స్ వంటి విభాగాలు ఉన్నాయి. బిఎఫ్‌ఎఫ్‌ను ఎక్కువగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి మోహరిస్తున్నా .. 2009 నుంచి వామపక్ష తీవ్రవాద ప్రభావ ప్రాంతాల్లోనూ మొహరిస్తుంది. సిఆర్‌పిఎఫ్‌ను అంతర్గత భద్రతా విధుల కోసం వినియోగిస్తున్నారు. ఈశాన్య, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో ఎక్కువగా మోహరిస్తున్నారు. ఐటిబిపిను చైనా సరిహదుల వెంబడి మోహరిస్తున్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)కు పాత్ర ప్రభుత్వ ఇన్‌స్టాలేషన్‌లను రక్షించడం, విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్స్ వద్ద మోహరించడం వంటి విధులు కేటాయించారు. సశాస్త్ర సీమా బల్ (ఎస్‌ఎస్‌బి) నేపాల్, భూటాన్ సరిహద్దులను రక్షిస్తుంది. మయన్మార్‌తో సరిహద్దుల వెంబడి అస్సాం రైఫిల్స్ మోహరించి ఉంది. సిఎపిఎఫ్‌లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్‌సిజి) కూడా ఉన్నాయి.

కాంపౌండ్ మిక్స్‌డ్ ఫైనల్‌కు భారత్

- సెమీస్‌కు దీపిక కుమారి

సియోల్(కొరియా): ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-2లో భారత ఆర్చర్లు సత్తా చాటుతున్నారు. శుక్రవారం జరిగిన కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్ ఫైనల్‌కు చేరింది. వెన్నం జ్యోతి సురేఖ-ప్రియాన్ష్ బృందం శుక్రవారం జరిగిన కాంపౌండ్ మిక్స్‌డ్ విభాగంలో ఆతిథ్య కొరియాపై హోరాహోరీపోరులో నెగ్గింది. ప్రపంచ 2వ ర్యాంక్ మిక్స్‌డ్ జట్టయిన భారత్.. కొరియాపై 158-157పాయింట్ల తేడాతో విజయం సాధించింది. శనివారం జరిగే ఫైనల్లో అమెరికాకు చెందిన ఒలీవియా డీన్-సోవియర్‌లతో తలపడనున్నారు. వీరు టాప్ ర్యాంక్‌లో ఉన్నారు. ఇక మహిళల విభాగంలో దీపిక కుమారి 6-5సెట్ల తేడాతో స్లొవేనియాకు చెందిన టింకారాను ఓడించింది.

టి20 ప్రపంచకప్ అంబాసిడర్‌గా యువరాజ్

- అఫ్రిది, గేల్, బోల్ట్‌లకూ చోటు..

దుబాయ్: ఐసిసి టి20 ప్రపంచకప్ అంబాసిడర్లుగా ముగ్గురు క్రికెటర్లతోపాటు ఓ అథ్లెట్ ఎంపికయ్యారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) శుక్రవారం ఓ ప్రకటనలో టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్‌తోపాటు షాహిద్ అఫ్రిది(పాకిస్తాన్), క్రిస్ గేల్(వెస్టిండీస్), ఉసేన్ బోల్ట్(జమైకా)లను ఎంపికచేసింది. ఐసిసి శుక్రవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2007 తొలి టి20 ప్రపంచకప్‌ను టీమిండియా చేజిక్కించుకోవడంలో యువరాజ్ సింగ్ కీలకపాత్ర పోషించగా.. 2009లో పాకిస్తాన్ జట్టు ఈ టైటిల్‌ను నెగ్గడంలో అఫ్రిది కీలక పాత్ర పోషించారు. ఇక వెస్టిండీస్ జట్టు రెండుసార్లు టి20 ప్రపంచకప్‌ను చేజిక్కించుకోవడంలో క్రిస్ గేల్ ముఖ్య పాత్ర పోషించాడు. ఇక జూన్ 2నుంచి అమెరికా-వెస్టిండీస్ వేదికలుగా టి20 ప్రపంచకప్ జరగనున్న సంగతి తెలిసిందే.



నిర్మాణంలో ఉన్న ఆదోని మెడికల్ కళాశాల

స్వప్నం సాకారమయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి)

స్థాయిలోనే ఉన్నాయి. మొత్తం పనులు పూర్తికావడానికి ఇంకా ఒకటిన్నర సంవత్సరం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రాధాన్యత పనులు జులై ఆఖరికి పూర్తయ్యే అవకాశం ఉంటుందని అంటున్నారు.

నీటి సమస్య సహా నిధుల కొరత కారణంగానే మెడికల్ కళాశాల పనులు మందకొడిగా సాగుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి.

పులివెందుల, మదనపల్లిలో మొదటి విడత భవనాలు

వైఎస్‌ఆర్ జిల్లాలోని పులివెందుల, అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి నియోజకవర్గ కేంద్రాల్లో భవనాల నిర్మాణం జరుగుతోంది. మూడు విడతలుగా భవనాల నిర్మాణం చేపట్టగా మొదటి విడత భవనాలు మాత్రం పూర్తయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థుల అవసరాలకు ఇవి సరిపోతాయని చెబుతున్నారు. ఎనిమిది డిపార్టుమెంట్లకు ఫేజ్-1 భవనాలోనే వేరువేరు గదులను కేటాయించారు. ల్యాబ్స్, లైబ్రరీ, హాస్టల్స్ గదులకు సంబంధించిన ఏర్పాట్లలో వైద్య కళాశాల అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఒటి, ల్యాబ్స్ సదుపాయాలకు సంబంధించిన మిషనరీస్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. అడ్మిషన్ల నాటికి పూర్తి స్థాయిలో మౌలిక వసతులను ఏర్పాట్లు చేస్తామని వైద్య కళాశాల యంత్రాంగం చెబుతోంది. వైద్య కళాశాలల్లో రోడ్లు, తాగునీటి సదుపాయాలను కూడా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాల్సిఉంది.

ఓనిర్మాణంలో ఉన్న మదనపల్లె వైద్య కళాశాల

పులివెందుల వైద్య కళాశాల

ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ దారుణం : సిఐటియు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమని సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 1149వ రోజుకు చేరాయి. దీక్షల్లో కూర్చున్న వారినుద్దేశించి చంద్రమౌళి మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలంగా జరుగుతున్న ఉద్యమం చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం హేయమైన చర్య అని తెలిపారు. పబ్లిక్ సెక్టార్ ప్రాధాన్యతపై ప్రజా సంఘాలు, కార్మికులు గొంతెత్తి మాట్లాడినా ప్రభుత్వాలు చలించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నాయన్నారు. దీక్షల్లో సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు, కె.నరసింగరావు, పి.ఆదినారాయణ (బాబా), సిహెచ్.నాగరాజు, దాసరి అప్పారావు, కె.కలుదాస్, పి.రవికుమార్, కె.మోహనరావు, జి.పైడిరాజు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో విత్తన పంపిణీని ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

'అనంత'లో వేరుశనగ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - గుమ్మఘట్ట

అనంతపురం జిల్లాలో సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. సబ్సిడీ విత్తనాల కోసం అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధిలో 40,704 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గుమ్మఘట్ట మండల కేంద్రంలో విత్తన పంపిణీని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి రైతుకూ విత్తన కాయలు అందిస్తామని కలెక్టర్ తెలియజేశారు. అర్ధఎకరా రైతుకు 30 కేజీల బ్యాగు ఒకటి, ఎకరా ఉన్న వారికి రెండు బ్యాగులు, ఎకరాకు మించి ఉన్న రైతులకు మూడు బ్యాగులు అందజేయనున్నారు. ఒక్క బ్యాగుకు ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ ఇవ్వనుంది. 4.94 లక్షల ఎకరాల్లో వేరుశనగను సాగు చేయనున్నారని అధికారులు అంచనా వేశారు.

పోలవరం నిర్వాసితుడు ఆత్మహత్యాయత్నం

- ఆర్అండ్ఆర్ కార్యాలయం వద్ద ఘటన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ రాకపోవడంతో మనస్థాపం చెంది పోలవరం నిర్వాసితుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు కార్యాలయం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు కోసం దేవీపట్నానికి చెందిన ఉండమట్ల సీతారామయ్యకు సంబంధించి రెండు ఎకరాల భూమి, ఇంటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అప్పటి నుంచి సీతారామయ్యకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఎటువంటి సాయం అందలేదు. ఎనిమిదేళ్లుగా పలు కార్యాలయాల చుట్టూ తిరిగినా ఎలాంటి ఫలితం దక్కలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం ధవళేశ్వరంలోని ఆర్అండ్ఆర్ కార్యాలయానికి వచ్చారు. ప్యాకేజీ కోసం వినతిపత్రం అందించారు. కార్యాలయ సిబ్బంది వెబ్‌సైట్‌లో వివరాలు పరిశీలించి రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విచారణలో ఉందని ఆయనకు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రావడంలేదన్న ఆందోళనతో ఆయన బయటకు వెళ్లిపోయారు. అనంతరం తనతో తీసుకొచ్చిన పురుగులమందు తాగారు. గమనించిన సిబ్బంది వెంటనే 108కు సమాచారం అందించారు. వారు బాధితుడిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

ప్రజాస్వామ్యానికి మోడీ ప్రమాదకరం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

ప్రజాస్వామ్యానికి నరేంద్రమోడీ ప్రమాదకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. తిరుపతిలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రధాని పదవి కోసం మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మోడీ విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తెలిపారు. అందుకే లౌకికవాదం కాపాడుకోవడానికి ఇండియా వేదిక ఏర్పడిందని తెలిపారు. మాచర్ల ఘటనలో ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డిపై కేసు పెడితే పది రోజులపాటు పోలీసులు పట్టుకోలేదన్నారు. ఇప్పుడు ఆయన అరెస్టు కాకుండా హైకోర్టు నుంచి ఉత్తర్వులు పొందారన్నారు. ఇందుకు పోలీసులే కారణమని విమర్శించారు. పోలీసు వ్యవస్థను తప్పుదారి పట్టించిన అపఖ్యాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్ విధానాలతో పోలీసులు వారి విధులే మరచి పోయారన్నారు. తిరుపతిలో జర్నలిస్టులకు, పార్టీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలను సిపిఐ ఖండిస్తోందన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బు పంపిణీ చేస్తున్నప్పటికీ కమిషను చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఎన్నికల కమిషన్ వైఫల్యంపై తాను సుప్రీం కోర్టులో పిటిషను దాఖలు చేశానని, అది విచారణకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై ఈ నెల 27, 28 తేదీల్లో సుదీర్ఘ వాదనలు వింటామని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఇందులో భాగంగా బెయిల్ పిటిషన్లపై సోమవారం సిబిఐ, కవిత తరపున వాదనలు వింటామని పేర్కొంది. అలాగే మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వాదనలు వినిపించేందుకు అవకాశం కల్పించింది. లిక్కర్ కేసులో ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ మంజూరు, అలాగే ట్రయల్ కోర్టు కవిత అరెస్టుకు సిబిఐకి అనుమతి, కస్టడీ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్లలో మొత్తం 50 మంది నిందితుల్లో కవిత ఒక్కరే మహిళ అని, మహిళా చట్టాలను పరిగణనలోకి తీసుకొని ఆమెకు బెయిల్ ఇవ్వాలని ఆమె తరపున న్యాయవాది విక్రమ్ చౌదరి హైకోర్టును విజ్ఞప్తి చేశారు.

అభ్యర్థులకు సిసి టివి లింక్‌పై వివరాలివ్వండి

- స్ట్రాంగ్ రూమ్‌ల చుట్టూ సిసి కెమెరాల ఏర్పాట్ల వివరాలివ్వండి : ఇసికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ఇవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద ఏర్పాటుచేసిన సిసి టివి లింక్స్‌ను ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులందరికీ ఇవ్వడంపై వివరాలు సమర్పించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశించింది. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన విధంగా సిసి టివి లింక్స్ ఇచ్చే విషయంపై పూర్తి వివరాలు నివేదించాలని పేర్కొంది. స్ట్రాంగ్ రూమ్‌లకు అన్ని వైపులా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలనే వినతులపై తీసుకున్న చర్యలు నివేదించాలని కూడా ఆదేశించింది. సిసి టివి లింక్స్ అభ్యర్థులందరికీ అవకాశం కల్పించాలన్న కేంద్ర ఎన్నికల సంఘ నిబంధనలను విధిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేయలేదంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు, విశాఖ ఎంపి అభ్యర్థి కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేశారు.

బంగాళాఖాతంలో వాయుగుండం

- పలు చోట్ల వర్షాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. వాయుగుండం పశ్చిమ బెంగాల్ వైపు కదిలినా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వర్షాలు పడినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శని, ఆదివారాల్లోనూ వర్షాలు కురుస్తాయని తెలిపారు. శుక్రవారం నాడు కాకినాడలో 96 మిల్లీమీటర్లు, శంఖారావంలో 65.2, పిఠాపురంలో 62.5, పెదపూడిలో 59, యలమంచిలిలో 42.7, సామర్లకోటలో 39.7, చింతపల్లిలో 35.5, నర్సీపట్నంలో 20.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 60 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడినట్లు పేర్కొన్నారు. శనివారం నాడు అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, చిత్తూరు, విజయనగరం, మన్యం, విశాఖపట్నం, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అన్నమయ్య, తిరుపతి, సత్యసాయి, కడప జిల్లాల్లో పిడుగులతోపాటు వర్షాలు పడే అవకాశం వుందన్నారు. ఆదివారం నాడు శ్రీకాకుళం, మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచించారు.

ఫుడ్‌ప్యాట్స్ కార్మికుల విజయం తథ్యం

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి -తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా)

వేతన ఒప్పందం కోసం ఫుడ్‌ఫ్యాట్స్ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు అభినందనీయమని, కార్మికులు మరింత ఐక్యంగా, పట్టుదలతో పోరాడితే విజయం తథ్యమని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. వేతనం ఒప్పందంపై యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ 3ఎఫ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ఫుడ్‌ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ ప్రధాన గేటు వద్ద కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

ఎస్.రంగారావు, ఎఫ్ఐటియు రాష్ట్ర నాయకులు మూర్తి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ.. 14 నెలలుగా వేతన ఒప్పందం అమలు చేయకుండా 3ఎఫ్ యాజమాన్యం కాలయాపన చేయడాన్ని ఖండించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా, వేతన ఒప్పందం 2023 మార్చిలోనే ముగిసినా ఎందుకు కొత్త ఒప్పందం చేయడంలేదని యాజమాన్యాన్ని నిలదీశారు. వేతన ఒప్పందం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అమలు చేయాలని కోరారు. వేతన ఒప్పందంపై యాజమాన్యంతోనూ, ఏలూరు లేబర్ అధికారులతోనూ దఫదఫాలుగా చర్చలు జరిగాయని తెలిపారు. 3ఎఫ్ యాజమాన్యం మొండివైఖరి వీడకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎఫ్ఐటియు రాష్ట్ర నాయకులు మూర్తి మాట్లాడుతూ 3ఎఫ్ కార్మికులు చేపట్టిన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

నిర్విరామంగా ఆరోగ్యశ్రీ సేవలు

- ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ జి లక్ష్మీశా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్యశ్రీ ద్వారా అందరికీ సకాలంలో వైద్యం అందుతోందని, ఎక్కడా ఈ సేవలకు అంతరాయం ఏర్పడలేదని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ జి లక్ష్మీశా వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవలకు అంతరాయం కలిగించకుండా సేవలు అందించాలని చేసిన విజ్ఞప్తికి నెట్‌వర్క్ హాస్పటల్స్ సహకరిస్తున్నాయని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.3,566.22 కోట్లను నెట్‌వర్క్ హాస్పటల్స్ ఖాతాలో జమ చేశామని, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లో రూ.366 కోట్లను నెట్‌వర్క్ హాస్పటల్స్‌కు జమచేశామని తెలిపారు. ఈ నెల 22న 6,718 మంది, 23న 7,118 మంది లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందారని వివరించారు. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో రోజుకు సగటున 5,349 మంది లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ సేవలు పొందారన్నారు. పొరుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన హాస్పటల్స్‌లో కూడా ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయించుకునే వెసులుబాటు ఉందన్నారు.

ప్రభుత్వమే డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలి

ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం రవాణాశాఖ ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేయాలని, జూన్ ఒకటి నుంచి ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్ సిఫార్సుతో డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వాలనే ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ శివాజి, ముజఫర్ అహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రంగాలనూ ప్రైవేటుపరం చేయాలనే కుట్రతోనే కీలకమైన రవాణా రంగాన్ని ప్రైవేటీకరించేందుకు బిజెపి ప్రభుత్వం చట్టం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తలూపడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజల భద్రత రీత్యా రవాణా రంగంలో ఎలాంటి ప్రక్రియ అయినా ప్రభుత్వ అజమాయిషీలోనే వుండాలన్నారు. భద్రతా ప్రమాణాలను తప్పకుండా పాటించాల్సిన డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియను ప్రైవేట్‌కు ఇవ్వడం సరైందికాదన్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన ఈ ప్రక్రియపై ప్రభుత్వం పునరాలోచన చేసి, ప్రైవేట్‌కు ఇవ్వాలన్న ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - కొత్తచెరువు (సత్యసాయి జిల్లా)

రామాంజినేయులు (ఫైల్‌ఫొటో)

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీసత్యసాయి జిల్లా మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... లోచర్ల గ్రామానికి చెందిన రైతు మునిమడుగు రామాంజనేయులు (57) తనకున్న ఎకరా పొలంతోపాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. ఇందులో వేరుశనగ, ఇతర ఉద్యానవన పంటలు సాగు చేసేవారు. సాగు నిమిత్తం దాదాపు రూ.10 లక్షల వరకు అప్పులు చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పంటలు సక్రమంగా పండకపోవడంతో అప్పులకు వడ్డీ భారం అధికమైంది. రుణదాతల ఒత్తిడి, అప్పులు తీరే మార్గం లేక ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని రామాంజనేయులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలాన్ని సిఐ రాజా రమేష్ పరిశీలించారు.

తగ్గిన సమీక్షలు

- జరగని డిసిసి, డిఎల్ఆర్‌సి భేటీలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జిల్లాల అభివృద్ధిలో కీలకమైనవి జిల్లా సమన్వయ కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా సమావేశాలే. అనేక జిల్లాల్లో ఇటువంటి సమావేశాలు, సమీక్షలపై శ్రద్ధ తగ్గుతోందన్న విమర్శలు వస్తున్నాయి. సంక్షేమం, అభివృద్ధికి కీలకమైన ఈ సమావేశాలపై కొన్ని జిల్లాల్లో పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో కార్యదర్శుల సమావేశాలు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాలు ఎంత ప్రాధాన్యత కలిగినవో జిల్లాల్లో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశాలు అంతే ముఖ్యమైనవి. వీటిని జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్‌ల ఛైర్మన్ల ఆధ్వర్యాన బ్యాంకులతో నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

ప్రధానంగా వార్షికాంతంలో నిర్వహించే సమావేశాలకు మరింత ప్రాధాన్యత ఉంటుంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 11 జిల్లాల్లో ఈ రెండు రకాల సమీక్షలూ నిర్వహించలేదు. సమావేశాల నిర్వహణకు ప్రత్యేక తేదీలను ఖరారు చేసినప్పటికీ, కొన్ని జిల్లాల్లో మాత్రం స్పందన కనిపించలేదు. అల్లూరి సీతారామరాజు, బాపట్ల, చిత్తూరు, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, గుంటూరు, కర్నూలు, ఎన్‌టిఆర్, పల్నాడు, నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటు డిసిసి, ఇటు డిఎల్ఆర్‌సి సమీక్షలు జరగలేదు. వర్షాకాలంలో ప్రజలకు, రైతులకు నష్టం వాటిల్లకుండా చూసేందుకు, నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలు తీసుకోవడం, వేసవిలో కూడా పంటలు, ప్రజలకు, తాగునీరు వంటి చర్యలు తీసుకునేందుకు ఈ భేటీల్లోనే చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాస్థాయిలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలపైనా సమీక్షించాల్సి ఉంటుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన సమావేశాల నిర్వహణలో అలసత్వం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటివరకు సమీక్షలు నిర్వహించని జిల్లాల్లో వెంటనే ఈ సమావేశాలు నిర్వహించాలని ఆయా జిల్లాల యంత్రాంగాలకు స్పష్టం చేసినట్లు తెలిసింది.

కొనసాగుతున్న కార్డన్ సెర్చ్

- 1313 వాహనాల సీజ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 22 నుంచి చేపట్టిన కార్డన్ సెర్చ్ శుక్రవారం కూడా కొనసాగింది. 276 ప్రాంతాల్లో చేపట్టిన కార్డన్ సెర్చ్‌లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 1,313 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అనుమానాస్పదంగా వున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. 24 కేసులు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేశారు. మరో ఎనిమిది మందికి 41ఎ నోటీసులు జారీ చేశారు. పలు ప్రాంతాల్లో నాటుసారా, అక్రమ మద్యంపై దాడులు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు నాటుసారా తయారీకి ఉపయోగించే ఊటను ధ్వంసం చేశారు. అక్రమంగా నిల్వ వుంచిన నాలుగు వేల లీటర్ల డీజిల్‌ను సీజ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకారం అందించాలని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఈ మేరకు ఒక ప్రకటనలో కోరారు. ఎక్కడైనా.. ఎవరైనా.. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతుంటే 112, 100 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ కార్మికుల కోసం దేశవ్యాప్త ఉద్యమాలు

సమావేశంలో మాట్లాడుతున్న విక్రమ్ సింగ్, పక్కన దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-బి.కొత్తకోట (అన్నమయ్య జిల్లా)

వ్యవసాయ కార్మికుల జీవితాల్లో గణనీయమైన అభివృద్ధి జరగాలంటే భూ సంస్కరణలు అమలు జరగడమే మార్గమని, అందుకోసం వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త ఉద్యమాలు చేపడుతుందని ఆ సంఘం అఖిల భారత సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ అన్నారు. అన్నమయ్య జిల్లా హార్సిలీహిల్స్‌లో జరుగుతున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరముందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వలన వ్యవసాయ రంగం కుదేలవుతోందని వివరించారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలు పెద్దఎత్తున పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇందుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం విశేషమైన కృషి చేసిందని తెలిపారు. వ్యవసాయ ఉద్యమాలు మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో దేశ రాజధాని ఢిల్లీలో నూతన కార్యాలయ భవన నిర్మాణం చేపట్టామని, ఈ భవన నిర్మాణానికి వ్యవసాయ కార్మికులు నిధులు అందించి సహకరించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి పని ప్రదేశాల్లో పర్యటనలు చేసి సమస్యలు గుర్తించాలని, వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రవి, నారాయణ, పుల్లయ్య, అన్వేష్, ఓబులరాజు, పెద్దన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — కంచికచర్ల బ్రాంచి : కంచికచర్ల, NTR జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : 1) కోటేశ్వరరావు తోట,** తండ్రి : నరసింహారావు, డోర్ నెం. 9-12, జుజ్జూరు రోడ్డు, కంచికచర్ల పోస్టు, కృష్ణా జిల్లా, ఎపి - 521180. **2) శ్రీమతి పద్మజ తోట,** భర్త : కోటేశ్వరరావు తోట, డోర్ నెం. 9-12, జుజ్జూరు రోడ్డు, కంచికచర్ల పోస్టు, కృష్ణా జిల్లా, ఎపి - 521180. **3) చంద్రశేఖర్ దేవిరెడ్డి,** తండ్రి : సుబ్బారావు, డోర్ నెం. 1-133, పెద్ద బజారు, కంచికచర్ల పోస్టు, కృష్ణా జిల్లా, ఎపి - 521180. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 33,94,530- (అక్షరాలా ముప్పై మూడు లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల ముప్పై రూపాయలు మాత్రమే)** + ది. 30-01-2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 03-02-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 22-05-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 33,94,530- (అక్షరాలా ముప్పై మూడు లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల ముప్పై రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం, సర్వే నెం. 505/ఎ10, 13వ వార్డు, కంచికచర్ల గ్రామం, డోర్ నెం. 13-80 వద్ద 58 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము అందలి నిర్మించి ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ దానికి చెందిన గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్స్. **హద్దులు : తూర్పు :** కావటి కృష్ణమూర్తి మరియు ఇతరుల ఆస్తి - 36 అ॥, **దక్షిణం :** పాశం కొండలరావు గారి ఇల్లు మరియు భూమి - 15 అ॥, **పడమర :** చెవిటికల్లు రోడ్డు - 38.6 అ॥, **ఉత్తరం :** పంచాయితీ రోడ్డు - 13.0 అ॥

తేది : 22-05-2024 — స్థలం : కంచికచర్ల
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — కంచికచర్ల బ్రాంచి : కంచికచర్ల, NTR జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : గుడె శ్రీధర్,** తండ్రి : సీతారామాంజనేయులు, 10-263, గొట్టిముక్కల రోడ్డు, కంచికచర్ల పోస్టు, కృష్ణా జిల్లా, ఎపి - 521180. **శ్రీమతి గుడె సంధ్యారాణి,** భర్త : శ్రీధర్, 10-263, గొట్టిముక్కల రోడ్డు, కంచికచర్ల పోస్టు, కృష్ణా జిల్లా, ఎపి - 521180. **శ్రీ గుడె శబరి,** తండ్రి : నాగేశ్వరరావు, 6-65, నక్కలంపేట, పరిటాల, కంచికచర్ల, కృష్ణా జిల్లా, ఎపి - 521180. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 10,91,444/- (అక్షరాలా పది లక్షల తొంభై ఒక్క వేయి నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** + ది. 30-01-2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 03-02-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 22-05-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 10,91,444/- (అక్షరాలా పది లక్షల తొంభై ఒక్క వేయి నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం, సర్వే నెం. 452/2, కంచికచర్ల గ్రామం వద్ద 242 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించి ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ దానికి చెందిన గ్రౌండ్ ఫ్లోర్. **హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు-34 అ॥, **దక్షిణం :** ఎ. సత్యనారాయణ గారి ఆస్తి - 64 అ॥, **పడమర :** పంచాయితీ రోడ్డు-34 అ॥, **ఉత్తరం :** పి. సత్యనారాయణ గారి ఆస్తి - 54 అ॥

తేది : 22-05-2024 — స్థలం : కంచికచర్ల
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd, Sponsor: CANARA BANK)
40-5-9/17, 1వ అంతస్తు, సిద్ధార్ధ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010, ఫోన్: 7625079119.
Email: vijaywada@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699.

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటను
అనుబంధం -(రూల్ 9(1) కి సంబంధించిని నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని ప్రొవిసో రూల్ 9(1)తో చదవబడిన ఫైనాన్షియల్ అసెస్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూర్టిజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ కింద స్థిరాస్తుల విక్రయానికి సంబంధించిన సేల్ నోటీసు.

క్యాన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి తీసుకున్న భౌతిక స్వాధీనాన్ని సురక్షిత రుణదాతకు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. 15-06-2024న రూ.40,47,386/-(రూ.నలభై లక్షల నలభై ఏడు వేల మూడు వందల ఎనభై ఆరు మాత్రమే) రికవరీ కోసం 15-06-2024న "ఉన్నట్లుగానే" బ్రాంచ్‌లో విక్రయించబడుతుంది. కాన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కారణంగా, రుణగ్రహీత నుండి 1)శ్రీ.ఒగ్గు రాజేష్(దరఖాస్తుదారు) 2)శ్రీమతి ఒగ్గు దీప్తి (సహ-దరఖాస్తుదారు) 24-05-2024 నాటికి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి. రిజర్వ్ ధర రూ.29,00,000/- (రూ. ఇరవై తొమ్మిది లక్షలు మాత్రమే) మరియు డబ్బు డిపాజిట్ రూ.2,90,000/- (రూ.రెండు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

799.25 చదరపు గజాల విస్తీర్ణంలో 39.96 చ.గజాల అన్‌డైవ్ షేర్ చందమామ ఎనక్లేవ్ రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.304తో పాటు 788చ.అ విస్తీర్ణం, సాధారణ ప్రాంతం 212చ.అ మరియు స్కూటర్ మరియు కార్ పార్కింగ్ ప్రాంతం 100 చ.అ డోర్.నెం: 43-106/1-45,ర్.ఎస్.23/2, మునిసిపల్ వార్డ్‌లో ఉంది.వార్డ్ నెం.16 నందమూరి నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా., ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కమ్ కారిడార్ మరియు మెట్ల కేసులోబీ పశ్చిమం:ఆకాశానికి తెరువు దక్షిణం:ఆకాశానికి తెరవండిబీ ఉత్తరం:ఆకాశానికి తెరవండి సైట్ సరిహద్దులు తూర్పు: గుళహరు సుబ్రహ్మణ్యం రాజు ఆస్తిబీ దక్షిణం:మునిసిపల్ రోడ్‌బీ పశ్చిమం: ఇతరుల ఆస్తిబీ ఉత్తరం: సాగి పరమేశ్వరమ్మ ఆస్తి

భారం: **NIL(16.544807, 80.636474 Google Coordinates)**

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు క్యాన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్.,(www.canfinhomes.com) యొక్క అధికారిక వెబ్‌సైట్‌లో అందించబడ్డాయి. దయచేసి క్రింది లింక్‌ను చూడండి https://www.canfinhomes.com/searchauction.aspx.

తేది : 20-05-2024 — స్థలము : విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యుఎంఎఫ్‌బి గుడివాడ బ్రాంచ్-01461
10/52-1, గౌరీశంకరపురం, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301

స్వాధీనత ప్రకటన షెడ్యూల్(6)(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యుఎంఎఫ్‌బి గుడివాడ శాఖ.** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది. 10-05-2023** న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి **రూ.12,56,264.80 పై** (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఆరు వేల రెండు వందల అరవై నాలుగు మరియు ఎనభై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. 1)**శ్రీ గౌరిపర్తి బసవేశ్వర బాబు** తండ్రి: పాప రాజు డోర్ నెం 30/190, మలకపట్నం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా-521001.. 2)**శ్రీమతి గౌరిపర్తి పద్మజ** భర్త: శ్రీ గౌరిపర్తి బసవేశ్వర బాబు డోర్ నెం.30/190, మలకపట్నం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా-521001.సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 9 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు **తేది. 24-05-2024** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** వారికి బకాయి **రూ.12,56,264.80** పై మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, చెమ్మనగిరి పేట, మచిలీపట్నం, మునిసిపల్ పాత వార్డు నెం-5, డోర్ నెం 11/179 లోని 418 చ.గ ఖాళీ స్థలం శ్రీమతి గౌరిపర్తి పద్మజ గారికి చెందినది.
ఆస్తి సరిహద్దులు:తూర్పు :జి.పాప రాజు కాంపౌండ్ వాల్ కొంత వరకు పి నాగులు కొంత మేరకు **దక్షిణం:** కొంత మేరకు మరియు గద్దం సూర్య కుమారి కాంపౌండ్ గోడ కొంత **పడమర:** వి రాధా కృష్ణమూర్తి కాంపౌండ్ వాల్ కొంత వరకు అన్నం సుబ్బారావు కాంపౌండ్ గోడ కొంతవరకు **ఉత్తరం:** అన్నం సుబ్బారావు కాంపౌండ్ గోడ.

తేది : 24-05-2024 — ప్రదేశం : గుడివాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి.నెం. 33-21-23, మంజూ టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : శ్రీ లక్ష్మీ సీడ్స్ & పెస్టిసైడ్స్, ప్రొ॥ మాణిక్యాల సతీష్ కుమార్, డి.నెం. 7-56, ఎస్‌బిఐ దగ్గర, గుంటూరు, ఏపి - 522503. **హామీదారు : మాణిక్యాల సతీష్ కుమార్,** తండ్రి : మాణిక్యాల లక్ష్మయ్య, డి.నెం. 8-41, యాదవ రామాలయం వీధి దగ్గర, కాజా గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఏపి - 522503.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఎ. తేది : 11-05-2024 ప్రకారం బకాయి మొత్తం (రూ॥ల్లో)	ది. 11-05-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
CASH CREDIT - CCUTR A/c. No. 346405040072094	Rs. 27,59,142.39/-	Rs. 27,59,142.39/-
TERM LOAN -UGECL A/C No.346406990000030	Rs. 64,872/-	Rs. 64,872/-
Total Dues	Rs. 28,24,014.79/-	Rs. 28,24,014.79/-

ప్రాథమిక హామీ : తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.
ఐటమ్ నెం. 1 : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ ఏరియా, డి.నెం. 134/3 వద్ద 283.60 చ॥గ॥ల స్థలమునకు తూర్పు వైపున 134.06 చ॥గ॥లు లేదా 112.09 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము (సమీప డి.నెం. 8-129/1 & 8-41) **హద్దులు : తూర్పు :** కె. శ్రీనివాసరావు గారి స్థలము - 30.03 అ॥, **దక్షిణం :** యం. వెంకటరావు గారి ఆస్తి - 37.00 అ॥, **పడమర :** యం. మురళీ గోపి గారి ఆస్తి - 32.09 అ॥, **ఉత్తరం :** చావ తారక రామారావు గారి ఆస్తి - 39.05 అ॥, **పై సరిహద్దుల మధ్య 134.06 చ॥గ॥లు లేదా సమానమైన 112.09 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.**
ఐటమ్ నెం. 2 (నడవ స్థలము) : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ ఏరియా, డి.నెం. 134/3 వద్ద 26.47 చ॥గ॥లు లేదా 22.13 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము (సమీప డి.నెం. 8-129/1 & 8-41) **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1 యొక్క ఈ ఆస్తి పరిమితులు - 6.00 అ॥, **దక్షిణం :** యం. మురళీ గోపి గారి స్థలము - 40.00 అ॥, **పడమర :** పంచాయితీ బజారు - 6.00 అ॥, **ఉత్తరం :** చావా తారక రామారావు గారి ఆస్తి - 39.05 అ॥, **ఐటమ్ నెం. 1 మరియు ఐటమ్ నెం. 2, రెండు ఆస్తులు కలిపి 160.53 చ॥గ॥లు లేదా 134.22 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము.**

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **క్యాష్ క్రెడిట్ మరియు టర్మ్‌లోన్ క్రింద మా గవర్నర్‌పేట యుబిఐ బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 11-05-2024 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 11-05-2024 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 15-05-2024 — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

pnb पंजाब नैशनल बैंक punjab national bank (A Government of India Undertaking)
సర్కిల్ శాస్త్ర సెంటర్: వైజాగ్
డోర్ నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003, ఫోన్: 8114435036

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
వేలం తేదీ: 28.06.2024 & EMD కి చివరి తేదీ: 27.06.2024 4.00 PM ముందు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోనిరూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)& హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖాపెట్టిన /చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, వాటిని సంబంధిత రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) నుండి బ్యాంకు/ సెక్యూర్డు క్రెడిటార్‌కు వారి బకాయిలను రీకవరీ కొరకు దిగువ పట్టికలో పేర్కొన్న తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలాగే" మరియు ఉన్నది ఉన్నట్లు"** అనే ప్రాతిపదికన విక్రయించబడును. సంబంధిత ఆస్తులకు ఎదురుగా దిగువ పట్టికలో రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు తెలిపబడినవి.

క్ర. సం.	బ్రాంచ్ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా, ఖాతా	తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ/ యజమాని యొక్క పేరు (ఆస్తి(ల) తనఖాదారులు)	ఎ) SARFESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) 01.12.2023 నాటికి బాకీపడిన మొత్తం సి) SARFESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా తేది డి) లాంఛనప్రాయ/ భౌతిక/ నిర్మాణాత్మక స్వాధీనతా స్వభావం	ఎ) రిజర్వు ధర బి) ఇఎండి సి) బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేదీ/ సమయం	సెక్యూర్డు క్రెడిటార్‌కు తెలిసిన రుణభారాల వివరాలు
1	బి.ఓ: ఎం.వి.పికాలనీ, విశాఖపట్నం-(052210) ఖాతా నెం.05224011000933, 05221132000424 1) మెసర్స్ ఉమా శ్రీఅసోసియేట్స్, డోర్ నెం.12-16, కొత్త డోర్ నెం.1-145, కరేవరం గ్రామం, కంచరపాలెం, మంగళగిరి రోడ్, తెనాలి మండలం, గుంటూరు, పిన్: 522202 2) శ్రీ చుక్కపల్లి శ్రీ రామ్, డి.నెం:12-16, కొత్త డి.నెం.1-145, కరేవరం గ్రామం, కంచరపాలెం, మంగళగిరి రోడ్, తెనాలి మండలం, గుంటూరు పిన్: 522202. 3) శ్రీమతి చుక్కపల్లి ఉమా రాణి, డి.నెం.:12-16, కొత్త డి.నెం.1-145, కరేవరం గ్రామం కంచరపాలెం, మంగళగిరి రోడ్, తెనాలిమండల్, గుంటూరు పిన్: 522202.	ఆస్తి శ్రీ చుక్కపల్లి శ్రీరామ్ పేరున కలదు: 1) డి.నెం.474/4 (పాత) అసెస్‌మెంట్ నం.153 , డి. నెం.12-16 (పాత), కొత్త డి.నెం: 1-145, కరేవరం గ్రామం, కంచర్లపాలెం, తెనాలి వెస్ట్, గుంటూరు జిల్లాలోని ఎంటిసి దాబా ఇంటితో 265.27చ.గ.ల విస్తీర్ణపు పూర్తి నివాసిత స్థలం యొక్క ఈక్విటబుల్ తాకట్టు. సరిహద్దులు: తూర్పు: చుక్కపల్లి శ్రీరామ్‌కు కొడాలి సిందూర బహుమతిగా ఇచ్చిన ఆస్తి, 49.0 అ.లు, దక్షిణం: పంచాయితీ బజార్‌కు ఆనుకుని ఉన్న సంబంధిత ఆస్తి ప్రహారి గోడ, 50.0 అ.లు, పడమర: పంచాయితీ బజార్‌కు ఆనుకుని ఉన్న సంబంధిత ఆస్తి ప్రహారి గోడ 46.6 అ.లు, ఉత్తరం: కడియాల వెంకట్‌రావు ఆనుకుని ఉన్న సంబంధిత ఆస్తి ప్రహారి గోడ 46.6 అ.లు. 2) డి.నెం.474/4 (పాత) అసెస్‌మెంట్ నం.153 , డి. నెం.12-16 (పాత), కొత్త డి.నెం: 1-145, కరేవరం గ్రామం, కంచర్లపాలెం, తెనాలి వెస్ట్, గుంటూరు జిల్లాలోని ఎంటిసి దాబా ఇంటితో 219.44చ.గ.ల విస్తీర్ణపు పూర్తి నివాసిత స్థలం యొక్క ఈక్విటబుల్ తాకట్టు. సరిహద్దులు: తూర్పు: పంచాయితీ బజార్‌కు ఆనుకుని ఉన్న సంబంధిత ఆస్తి ప్రహారి గోడ51.0 అ.లు, దక్షిణం: పంచాయితీ బజార్‌కు ఆనుకుని ఉన్న సంబంధిత ఆస్తి ప్రహారి గోడ, 42అ.లు, పడమర:చుక్కపల్లి శ్రీరామ్‌కు చుక్కపల్లి శేషమాంబ బహుమతిగా ఇచ్చిన ఆస్తి, 49.0 అ.లు, ఉత్తరం: కడియాల వెంకట్‌రావు ఆనుకుని ఉన్న సంబంధిత ఆస్తి ప్రహారి గోడ-37 అ.లు. సేల్ డీడ్ నెం.08/2020 తేది.26.12.2019 & నెం.09/2020 తేది.26.12.2019 (రెండును 02.01.2020 న రిజిష్టర్డు అయినవి).	ఎ) 01-12-2023 బి)రూ.25,98,570.95 (రూపాయలు ఇరవైఐదులక్షల తొంబైఎనిమిదివేల ఐదువందల డెబ్బై& తొంబై ఐదు పైసలు మాత్రమే) ప్లస్ ఎన్‌పిఏ తరువాత స్వీకరించిన ఏదేని రికవరీని తగ్గించి 01.12.2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు & ఇతర చార్జీలు. సి) 02-03-2024 డి) లాంఛనప్రాయ స్వాధీనత	A) Rs.46.04 Lac B) Rs 4.60 Lac (27.06.2024) C) Rs 0.25 Lac	28.06.2024 From 11.00 AM to 5.00 PM	బ్యాంకు రికార్డుల ప్రకారం ఏలాంటి రుణభారాలు లేవు.

ఇ-వేలం అమ్మకపు నియమ నిబంధనలు:
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్‌మెంట్) రూల్స్ 2002లో పేర్కొన్నబడిన నియమ నిబంధనలకు లోబడి అమ్మకం వుంటుంది మరియు ఈ క్రింద పేర్కొనబడిన తదుపరి నిబంధనలు కూడా వర్తించును.
1) స్థిరాస్తుల అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలాగే" మరియు ఉన్నది ఉన్నట్లు"** అనే ప్రాతిపదికన విక్రయము జరుగును.
2) పై పేర్కొన్న షెడ్యూల్‌లో పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు అధీకృత అధికారికి తెలిపిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ ఈ ప్రకటనలో ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా లోపానికి సంబంధించి అధీకృత అధికారి జవాబుదారీ కాదు.
3) అమ్మకం అనునది దిగువ సంతకందారునిచే వెబ్‌సైట్: http://www.mstcecommerce.com వద్ద కల్పించిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా **తేది.28.06.202న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల** మధ్య నిర్వహించబడును.
4) అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలకు దయచేసి **www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in** లో రిఫర్ చేయండి.

తేది: 24-05-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/-విజయ క్రిష్ణ తుములూరి, (చీఫ్ మేనేజర్)/ అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్.

సంపాదకీయం

పారదర్శకతకు పాతర!

పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ఎన్ని ఓట్లు పోలైనదీ వెబ్‌సైట్‌లో వెల్లడించడానికి భారత ఎన్నికల కమిషన్ (ఇసి) నిరాకరించడం ద్వారా ఎన్నికల ప్రక్రియను, అందునా సాక్షాత్తూ ఇసి విశ్వసనీయతనూ ప్రశ్నార్థకం చేస్తున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే భారత్‌లో ఆ ప్రజాస్వామ్య ప్రక్రియలో అతి కీలకమైన పోలింగ్ సమాచారాన్ని వెల్లడించడంలో ఇసి ఇలా మీనమేషాలు లెక్కించడం దేశ ప్రతిష్టకు కూడా భంగకరం. ఓటింగ్ శాతం వివరాలను వెల్లడించడానికి తొలి దశ పోలింగ్ ముగిశాక 11 రోజులు, రెండో దశ పూర్తయ్యాక నాలుగు రోజులూ పట్టడం విస్తుగొలుపుతోంది. అంతేగాక పోలింగ్ ముగిసిన తరువాత ప్రకటించిన దానికంటె నాలుగైదు శాతం అధికంగా జరిగిందని తుది ఓటింగ్ వివరాలు వెల్లడించడం సందేహాలను మరింత పెంచుతోంది. ఇసి డేటా విశ్వసనీయతపైనే నీలినీడలు ముసురుకుంటున్న పరిస్థితి. గత ఎన్నికలన్నిటా పోలింగ్ ముగిసిన 24 గంటల్లోనే తుది వివరాలు వెల్లడించిన కమిషన్ ఈ ఆధునిక ఇంటర్నెట్ యుగంలో ఇంత ఆలస్యం ఎందుకు చేస్తోందన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. మోడీ మాయాజాలంలో ఏం కిరికిరి జరుగుతుందోనన్న అనుమానాలెన్నో!

ఓటింగ్ నిర్దిష్ట వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని ప్రతిపక్ష పార్టీలు ఇసికి విన్నవించినా లక్ష్యపెట్టలేదు. మీడియాకు గానీ ఈ అంశాలపై ఆసక్తికలిగిన సంస్థలకు, వ్యక్తులకు కూడా మొహం చాటేసిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన 48 గంటల్లోగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను ఇసి తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, దీనిపై ఇసికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, కామన్ కాజ్ సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. ఎన్నికల కమిషన్ బుధవారం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన 225 పేజీల అఫిడవిట్‌లో పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్ని ఓట్లు పోలైనదీ వెల్లడించాలన్న చట్టపరమైన ఆదేశాలేవీ లేవని పేర్కొనడం ఘోరమైన విషయం. పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్ల సంఖ్యను తెలియజేసే ఫారం-17సిని స్కాన్ చేసి, దానిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని చట్టంలో ఎలాంటి ఆదేశాలు లేవనడం తప్పించుకునే ప్రయత్నమే తప్ప న్యాయస్థానం ఎదుట నిజాలు చెప్పే విధానం కాదు. పైపెచ్చు ఆ వివరాలు వెల్లడించడం వల్ల గందరగోళానికి ఆస్కారం ఏర్పడుతుందని, ఆ సమాచారాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉన్నదని ఇసి పేర్కొనడం హాస్యాస్పదం. పోలింగ్ ముగిసిన తర్వాత ఫారం-17సి పోలింగ్ ఏజెంట్ పొందవచ్చునని ఓ ఉచిత సలహా కూడా ఇచ్చింది. మొదటి, రెండవ విడత పోలింగ్ ముగిసిన తర్వాత ఇసి వెల్లడించిన పోలింగ్ శాతం కంటే ఆ తర్వాత విడుదల చేసిన ఓటింగ్ శాతం 5-6% ఎక్కువగా ఉన్నదని వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చడం బుకాయింపే! అలాగే ఇసి తన అఫిడవిట్‌లో పిటిషనర్లపై మండిపడుతూ కొన్ని శక్తులు తమ స్వప్రయోజనాల కోసం నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేయడం ఉడుకుమోత్తనం తప్ప వేరేమీ కాదు. పోలింగ్ ముగిసిన తర్వాత ఫారం-17సిపై ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి ఏజెంటుకు ఇస్తారు కనుక అది బహిరంగ సమాచారమేననీ, దాన్ని ఇసి తన వెబ్‌సైటులో ఉంచితే సమస్య ఏముంటుందన్న ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ ప్రశ్నకు సమాధానం చెప్పే పరిస్థితి ఇసికి లేదు.

ఇటువంటి నేపథ్యంలో ఓటింగ్ వివరాల వెల్లడిపై ఇసిని ఆదేశించలేమని సర్వోన్నత న్యాయస్థానం సైతం చేతులెత్తేయడం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర నిరాశ కలిగించింది. భారత ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు, ప్రపంచానికీ విశ్వసనీయత కలగాలంటే ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కలగాలి. అది ఎంతో అవసరం. అంతేగాక సకల రాజ్యాంగ వ్యవస్థల్లోకి సంఘపరివార్ శక్తులను చొప్పించిన నరేంద్రమోడీ పాలనలో ఎక్కడ ఏవైనా అక్రమాలు, రాజ్యాంగ ఉల్లంఘనలూ చోటుచేసుకునే ప్రమాదముంది. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిందే!

మహనీయుల మాట



సమాజం మతం మత్తులో
పడకుండా వుండాలంటే,
మూఢనమ్మకాలు తొలగిపోవాలంటే
విద్యా విధానంలో మార్పు రావాలి.
- థామస్ అల్వా ఎడిసన్,
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Thomas A Edison

ఇజ్రాయిల్ యుద్ధ నేరాల నేతలకు శిక్ష

వ్యాఖ్య

ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి యావో గాలంట్‌లకు, ఇస్మాయిల్ హనియేతో సహా ముగ్గురు హమాస్ నాయకులకు అరెస్టు వారంట్లు జారీ చేయాలని అంతర్జాతీయ నేర విచారణ న్యాయస్థానం (ఐసిసి) ప్రధాన ప్రాసిక్యూటర్ కరీం ఖాన్ కోరారు. గాజాపై ఏడు మాసాల పాటు సాగుతున్న యుద్ధంలో ఇజ్రాయిల్ ప్రధాని, రక్షణ మంత్రి మానవ జాతికి వ్యతిరేకంగా నేరాలు చేశారనీ, అలాగే యుద్ధ నేరాలకు పాల్పడ్డారనీ చెప్పేందుకు తగినన్ని సాక్ష్యాధారాలు వున్నాయని ప్రాసిక్యూటర్ పేర్కొన్నారు. గాజా ప్రజలను ఆకలితో మాడ్చి చంపడానికి ఉద్దేశపూర్వకంగా ప్రయత్నించారు. మహిళలు, పిల్లలు, పురుషులు చనిపోవడానికి కారకులయ్యారు. హమాస్ నాయకుల విషయానికి వస్తే అక్టోబర్ 7న దాడిలో ఇజ్రాయిల్ పౌరులపై అత్యాచారాలు జరిగాయని కూడా ప్రాసిక్యూటర్ ఉదహరించారు. ప్రాసిక్యూటర్ అభ్యర్థనను ఐసిసి న్యాయమూర్తుల మండలి ఆమోదించవలసి వుంటుంది. అయితే ఆయన దరఖాస్తును మాత్రం అయిదుగురు అంతర్జాతీయ న్యాయ నిపుణుల ప్యానెల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఊహించదగినట్టుగానే దీనిపై నెతన్యాహు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ విధంగా కోరడం చారిత్రక స్థాయి అనైతిక ఘాతుకమని ఆయన ఆరోపించారు. ఆధునిక కాలంలోనే తీవ్ర యూదు వ్యతిరేకులైన వారిలో కరీం ఖాన్ ఒకరని అభివర్ణించారు. రక్షణమంత్రి గాలంట్ దీన్ని యుద్ధంలో జోక్యం చేసుకోవడానికి జరుగుతున్న ఒక అవమానకర ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ యుద్ధానికి అతి పెద్ద మద్దతుదారైన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చీఫ్ ప్రాసిక్యూటర్ ప్రయత్నం దారుణమైనదన్నారు. ఇజ్రాయిల్, హమాస్‌లను పోల్చడానికే లేదన్నారు.

యుద్ధ నేరాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ సైన్యానికి తోడ్పడ్డంలో అమెరికా అంత కాకున్నా మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కూడా ఒక పాత్ర నిర్వహిస్తున్నది. డెన్మార్క్ పతాకంతో చెన్నై నుంచి ఇజ్రాయిల్ లోని హైఫా రేవుకు బయిలుదేరి వెళ్లిన రవాణా నౌకను స్పెయిన్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందులో 27 టన్నుల ప్రేలుడు పదార్థాలు వున్నట్టు చెబుతున్నారు. స్పెయిన్ ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు ఆయుధ ఎగుమతులు నిలిపేసింది. ఇప్పటికే అంతులేని పౌర మారణకాండ సాగుతున్న ఆ యుద్ధ ప్రాంతానికి మరిన్ని ఆయుధాలు చేరరాదన్న ఉద్దేశంతోనే కార్టగేనా రేవులో ఈ నౌకకు అనుమతి నిరాకరించినట్టు స్పెయిన్ ప్రకటించింది. ఈ నౌకలో ఎలాంటి ఆయుధాల రవాణా జరిగిందీ భారత ప్రభుత్వం వెల్లడించలేదు. అవి ఎక్కడ నుంచి వచ్చాయో కూడా చెప్పిందిలేదు. కాని చూస్తే ఇండియా ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా చేస్తున్నట్టు రికార్డు మాత్రం వుంది.

రంగంలోకి అమెరికా బ్రిటన్...

ఐసిసి అనేది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) వంటిది కాదు. జాతి మారణకాండలు, మానవ జాతికి వ్యతిరేకంగా నేరాలు చేసిన వారిని విచారించడం కోసం దేశాల మధ్య ఒప్పందంతో ఏర్పడింది. ఐసిసి వ్యక్తుల నేరాలను గాక కేవలం దేశాలనే విచారిస్తుంది. ఇప్పటి వరకూ ఐసిసి కేవలం అమెరికాకు, పాశ్చాత్య దేశాలకు వ్యతిరేకంగా నిలిచిన అరబ్, ఆఫ్రికన్ దేశాల నాయకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటూ వస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధంలో నేరాలు చేశారనే ఆరోపణతో గత ఏడాది రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఐసిసి తాఖీదులు జారీ చేసింది. అమెరికాకు, పాశ్చాత్య దేశాలకు వ్యతిరేకంగా నిలిచిన నాయకులను మాత్రమే ఐసిసి లక్ష్యంగా పెట్టుకున్నంత కాలం ఎలాంటి సమస్య రాలేదు. అమెరికా, దాని పాశ్చాత్య మిత్రులు ఐసిసి చర్యలకు మద్దతునిస్తూ వచ్చాయి. నిజానికి అమెరికా ఐసిసి ఏర్పాటు ఒప్పందంలో భాగస్వామి కాదు కూడా.

అమెరికా సన్నిహిత మిత్రదేశానికి చెందిన నాయకులను ఐసిసి విచారించ బూనుకోవడం ఇదే మొదటిసారి. దాంతో ఉన్నట్టుండి అమెరికా పాలన వ్యవస్థ నుంచి నిరసనల పరంపర ప్రారంభమైంది. 'మీరు ఇజ్రాయిల్‌ను టార్గెట్ చేయండి. మేము మిమ్మల్ని టార్గెట్ చేస్తాము' అంటూ రిపబ్లికన్ సెనెటర్ల బృందం ఒకటి కౌబాయ్ స్టయిల్‌లో నిరసన ప్రకటించింది. ఐసిసి జడ్జిలు ప్రాసిక్యూటర్లపై ఆంక్షలు విధించాలనే వాదనలూ వినిపిస్తున్నాయి. బ్రిటన్, జర్మనీలు ఐసిసి చర్యకు అనామోదం ప్రకటించాయి. కానీ

యూరోపియన్ యూనియన్‌లో సభ్యులుగా వున్న మూడు దేశాలు ఫ్రాన్స్, బెల్జియం, స్లావోకియాలు ఐసిసి ప్రాసిక్యూటర్‌కు మద్దతు తెల్పడమే అమెరికాను ఇబ్బంది పెడుతున్నది. గాజాలో సాగుతున్న యుద్ధంలో ఆగని ఘోరాలు అమెరికాలోనూ పశ్చిమ దేశాల వైఖరిలో కూడా భిన్న స్వరాలకు కారణమైనాయి. నార్వే, ఐర్లాండ్, స్పెయిన్‌లు పాలస్తీనా దేశాన్ని గుర్తించాలని నిర్ణయించాయి. ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను అనుమతించరాదని బెల్జియం, స్పెయిన్ నిర్ణయించాయి. మరో వైపున రఫా నగరంపై భూతల దాడి మొదలెట్టాలని ఇజ్రాయిల్ నిర్ణయించింది. నగర పౌరులను తూర్పు భాగం నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలని హుకుం జారీ చేసింది. రఫా ప్రాంతంలో ఆశ్రయం పొందుతున్న 15 లక్షల మందితో సహా 8 లక్షల మంది పౌరులు ఇప్పుడు మధ్య గాజా ఇతర ప్రాంతాలలోకి తరలిపోయారు. ఇజ్రాయిల్ ఆహార సరఫరాలు నిలిపివేయడంపై ఐసిసి ప్రాసిక్యూటర్ లేవనెత్తిన ఆరోపణ ఇప్పుడు నిర్ధారణ అయ్యింది కూడా. ఆహార పదార్థాల కొరత వల్ల భద్రతా సమస్యల వల్ల రఫా నగరానికి ఆహార పంపిణీ నిలిపివేస్తున్నట్టు ఐరాస మే 21న ప్రకటించింది.

మోడీ నేతృత్వంలో ఇండియా పాత్ర

తన మోసపూరిత విధానాన్ని కొనసాగిస్తున్న అమెరికా ఇజ్రాయిల్ సైన్యాన్ని ఎప్పటికప్పుడు బలోపేతం చేస్తూ భయానక మారణాయుధాలు సమకూరుస్తూనే వుంది. మరో వంక రఫా నగరంపై దాడులలో సాధారణ పౌరులు గాయపడకుండా చూడాలని పిలుపులివ్వడం బూటకత్వం మాత్రమే. ఇజ్రాయిల్‌కు 2600 కోట్ల డాలర్ల సైనిక సాయం అందించాలంటూ బైడెన్ పెట్టిన తీర్మానానికి అమెరికా కాంగ్రెస్ మే మూడవ వారంలో ఎట్టకేలకు ఆమోదం తెల్పింది. నిజానికైతే ఐసిసి ప్రాసిక్యూటర్ యుద్ధ నేరాలకు తోడైనందుకు అధ్యక్షుడు బైడెన్‌ను కూడా చేర్చాలి. యుద్ధ నేరాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ సైన్యానికి తోడ్పడ్డంలో అమెరికా అంత కాకున్నా మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కూడా ఒక పాత్ర నిర్వహిస్తున్నది. డెన్మార్క్ పతాకంతో చెన్నై నుంచి ఇజ్రాయిల్ లోని హైఫా రేవుకు బయిలుదేరి వెళ్లిన రవాణా నౌకను స్పెయిన్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందులో 27 టన్నుల ప్రేలుడు పదార్థాలు వున్నట్టు చెబుతున్నారు. స్పెయిన్ ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు ఆయుధ ఎగుమతులు నిలిపేసింది. ఇప్పటికే అంతులేని పౌర మారణకాండ సాగుతున్న ఆ యుద్ధ ప్రాంతానికి మరిన్ని ఆయుధాలు చేరరాదన్న ఉద్దేశంతోనే కార్టగేనా రేవులో ఈ నౌకకు అనుమతి నిరాకరించినట్టు స్పెయిన్ ప్రకటించింది.

అమెరికా సన్నిహిత మిత్రదేశానికి చెందిన నాయకులను ఐసిసి విచారించ బూనుకోవడం ఇదే మొదటిసారి. దాంతో ఉన్నట్టుండి అమెరికా పాలన వ్యవస్థ నుంచి నిరసనల పరంపర ప్రారంభమైంది. 'మీరు ఇజ్రాయిల్‌ను టార్గెట్ చేయండి. మేము మిమ్మల్ని టార్గెట్ చేస్తాము' అంటూ రిపబ్లికన్ సెనెటర్ల బృందం ఒకటి కౌబాయ్ స్టయిల్‌లో నిరసన ప్రకటించింది. ఐసిసి జడ్జిలు ప్రాసిక్యూటర్లపై ఆంక్షలు విధించాలనే వాదనలూ వినిపిస్తున్నాయి. బ్రిటన్, జర్మనీలు ఐసిసి చర్యకు అనామోదం ప్రకటించాయి. కానీ యూరోపియన్ యూనియన్‌లో సభ్యులుగా వున్న మూడు దేశాలు ఫ్రాన్స్, బెల్జియం, స్లావోకియాలు ఐసిసి ప్రాసిక్యూటర్‌కు మద్దతు తెల్పడమే అమెరికాను ఇబ్బంది పెడుతున్నది.

ఈ నౌకలో ఎలాంటి ఆయుధాల రవాణా జరిగిందీ భారత ప్రభుత్వం వెల్లడించలేదు. అవి ఎక్కడ నుంచి వచ్చాయో కూడా చెప్పిందిలేదు. కాని చూస్తే ఇండియా ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా చేస్తున్నట్టు రికార్డు మాత్రం వుంది. కొద్ది మాసాల కిందట ఇండియా నుంచి ఇజ్రాయిల్‌కు 20 హెర్మ్స్‌లా సైనిక డ్రోన్లు సరఫరా అయినట్టు వెల్లడైంది. ఇజ్రాయిల్‌కు చెందిన ఎల్బిట్ సిస్టమ్స్‌తో కలిసి అదానీ గ్రూపు సంయుక్తంగా నెలకొల్పిన ఫ్యాక్టరీలో ఈ డ్రోన్లు తయారైనాయి. గాజాలో పౌరుల మరణాలపై కొంత విచారం ప్రకటిస్తూనే ఇజ్రాయిల్ సైన్యానికి ఆయుధాలు సరఫరా చేయడంలో మోడీ ప్రభుత్వం బైడెన్ గొంతునే వినిపిస్తున్నది. రఫాపై ఇజ్రాయిల్ దాడిని నిలిపి మానవ మారణహోమాన్ని నిలువరించేందుకు తక్షణం తాత్కాలిక చర్యలైనా తీసుకోవాలంటూ దక్షిణాఫ్రికా కొత్తగా వేసిన పిటిషన్‌పై అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) ప్రస్తుతం విచారణ జరుపుతున్నది. దక్షిణాఫ్రికా, మరికొన్ని వర్ధమాన దేశాలతో కూడిన బృందం పాలస్తీనా ప్రజలకు న్యాయం జరగాలంటూ గట్టిగా నిలబడి పోరాడుతున్నది. ఈ మహత్తర పోరాటంలో మోడీ నాయకత్వంలోని ఇండియా చరిత్రలో అధర్మ పక్షంలో నిలబడింది.

(మే 22 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

గంగవరం పోర్టు నిర్వాసితులను బలిగొన్న 'అదానీ'

విశ్లేషణ

మే 16వ రాత్రి 9 గంటలకు గంగవరం పోర్టు అదానీ యాజమాన్యం, నిర్వాసిత నాయకులకు విశాఖ పోలీస్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం కుదిరింది. అదే రోజు రాత్రి 10 గంటల నుంచి గంగవరం పోర్టు పనులు చకచకా ప్రారంభమయ్యాయి. మే 3వ తేదీ వెంటనే పనులు ప్రారంభించాలని ఎ.పి. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు అమలు కాలేదు. నైపుణ్య కార్మికులు మే 3న రాత్రి 10 గంటలకు డ్యూటీకి వచ్చినా యాజమాన్యం డ్యూటీలు ఇవ్వలేదు. కానీ మే 16 రాత్రి నిర్వాసితుల తొలగింపుకు ఒప్పందం జరిగిన వెంటనే పోర్టు పనులు ఆగమేఘాల మీద సాగడానికి కారణం ఏమిటి? ఏప్రిల్ 10 నుండి గంగవరం పోర్టులో సాగుతున్న సమ్మె అదానీ యాజమాన్యం సృష్టి. ఈ సమ్మె నాటకం మోడీ, అదానీ కుట్ర. గంగవరం పోర్టులో నిర్వాసితులందర్నీ తొలగించాలి...గంగవరం నిర్వాసితులను బూచిగా చూపి విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వేటు వేయాలి...అనే తమ రెండు లక్ష్యాలను అదానీ యాజమాన్యం మే 16 నాటికి సాధించుకుంది. అందుకే పనులు ప్రారంభమయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి 36 రోజులు స్తంభించిపోయింది. కోక్ ఓవెన్ బ్యాటరీలు దెబ్బతిన్నాయి. విశాఖ స్టీల్‌కు వేల కోట్ల రూపాయలు నష్టం కలిగింది. అదానీకి కడుపు మంట చల్లారింది. ఈ ఒప్పందం ద్వారా ఏ.పి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కంటే పోలీసు బాస్ ఒప్పందమే గొప్ప అని రుజువు చేశారు.



సిహెచ్. నరసింగరావు

2023లో 65 రోజుల నిరవధిక సమ్మె అనంతరం విశాఖ జిల్లా మంత్రి అమరనాథ్ సమక్షంలో పోర్టు నిర్వాసితులకు వేతన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం 2024 ఏప్రిల్ నుండి నెలకు నిర్వాసితులకు రూ.1,500 అదనంగా జీతం పెరగాలి. జీతాలు పెరగాల్సిన సమయంలో కొంత మంది నిర్వాసితులను యాజమాన్యం రెచ్చగొట్టి ఉద్యమంలోకి దించింది. పోర్టు పనులు ఆపించింది. 2023 ఆగస్టు 31 ఒప్పందం అమలు చేస్తామని హామీనిస్తే సమ్మె ఆగిపోతుంది. కానీ యాజమాన్యం ఏ హామీ ఇవ్వడానికి కూడా ఎందుకు ముందుకు రాలేదు? గంగవరం పోర్టు కార్మికులకు తీవ్ర సమస్యలు ఉన్నాయి. సమస్యలపై ఎదిరించి పోరాడటం తప్ప ఒకేసారి డబ్బులు తీసుకోవడం పరిష్కారం కాదు. యాజమాన్యాలు కార్మికులపై ఒత్తిడి చేసి వి.ఆర్.ఎస్ ఇస్తుంటాయి. సెటిల్‌మెంట్ పేరుతో ఎంత డబ్బులిచ్చినా కార్మికుల జీతంతో సరిపోదు. కానీ 36 రోజులు నిరవధిక సమ్మె కొనసాగడానికి అదానీ యాజమాన్యం కారణమని నేడు అందరికీ అర్థమయ్యింది. గంగవరం పోర్టులో నిర్వాసితుల వాసన కూడా లేకుండా తొలగించడం, విశాఖ స్టీల్‌పై వేటు వేయడంతో పాటు పోర్టులో యూనియన్ నామరూపాలు లేకుండా చేయాలని అక్రమంగా ఆరుగురు కార్మిక నాయకులపై సస్పెన్షన్, బదిలీ వేటు వేశారు. యూనియన్‌లో ప్రారంభ సభ్యత్వం కూడా లేదని జె.సి.ఎల్ కు రాసి ఇవ్వాలని యాజమాన్యం ఒత్తిడి చేస్తున్నది. కార్మిక నాయకులు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

గంగవరం పోర్టు కార్మికులకు తీవ్ర సమస్యలు ఉన్నాయి. సమస్యలపై ఎదిరించి పోరాడటం తప్ప ఒకేసారి డబ్బులు తీసుకోవడం పరిష్కారం కాదు. యాజమాన్యాలు కార్మికులపై ఒత్తిడి చేసి వి.ఆర్.ఎస్ ఇస్తుంటాయి. సెటిల్‌మెంట్ పేరుతో ఎంత డబ్బులిచ్చినా కార్మికుల జీతంతో సరిపోదు. కానీ 36 రోజులు నిరవధిక సమ్మె కొనసాగడానికి అదానీ యాజమాన్యం కారణమని నేడు అందరికీ అర్థమయ్యింది. గంగవరం పోర్టులో నిర్వాసితుల వాసన కూడా లేకుండా తొలగించడం, విశాఖ స్టీల్‌పై వేటు వేయడంతో పాటు పోర్టులో యూనియన్ నామరూపాలు లేకుండా చేయాలని అక్రమంగా ఆరుగురు కార్మిక నాయకులపై సస్పెన్షన్, బదిలీ వేటు వేశారు. యూనియన్‌లో ప్రారంభ సభ్యత్వం కూడా లేదని జె.సి.ఎల్ కు రాసి ఇవ్వాలని యాజమాన్యం ఒత్తిడి చేస్తున్నది. కార్మిక నాయకులు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

నౌకాశ్రయాలు (పోర్టులు) దేశ ముఖద్వారాలు. దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు. దేశ రక్షణకు పోర్టులు కీలకం. అందువల్లనే ప్రపంచంలో కీలక రంగ పోర్టులు ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతున్నాయి. కానీ మన దేశంలోని పోర్టులన్నింటినీ అదానీకి అప్పగించాలని మోడీ కేంద్ర బి.జె.పి ప్రభుత్వం నిర్ణయించింది. పోర్టుల ద్వారా మాదకద్రవ్యాలు లక్షల కోట్లలో ఎగుమతులు, దిగుమతులు సాగుతున్నాయి. ఇటీవల విశాఖ పోర్టులో కంటైనర్‌లోనే మాదకద్రవ్యాలు పట్టుబడటం చూశాం. మన దేశంలో పోర్టులు మాఫియా కేంద్రాలుగా మారడానికి ముంద్రా అదానీ పోర్టు అగ్ర భాగాన ఉంది. ప్రైవేటీకరణలో భాగంగా మన రాష్ట్రంలోని గంగవరం, కృష్ణపట్నం పోర్టులు రెండూ అదానీ కబ్జా చేశారు. డి.వి.ఎస్.రాజు, నవయుగ కంపెనీ మెడలపై ఇ.డి కత్తి పెట్టి అదానీ లాక్కున్నారు. అదానీ తిమింగలం తన కంటే చిన్న కంపెనీలను మింగేసింది. కేంద్ర బి.జె.పి ప్రభుత్వానికి దేశ రక్షణ కంటే పోర్టులన్నింటినీ అదానీకి హస్తగతం చేయడం ప్రాధాన్యత అయ్యింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కార్మిక పోరాటాల ఫలితంగా అమ్మడం సాధ్యం కాలేదు. కానీ గంగవరం పోర్టును శిఖండి లాగా అడ్డుపెట్టి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడిసరుకు సరఫరా కాకుండా రకరకాల వంకలతో అదానీ యాజమాన్యం ఆటంకాలు కల్పిస్తున్నది. గంగవరం పోర్టు ప్రైవేట్ అయితే ప్రమాదమేమిటో నేడు ప్రజలందరికీ అర్థమయ్యింది. గంగవరం పోర్టు, విశాఖ స్టీల్ ప్రభుత్వ రంగంలో భాగంగా కొనసాగి ఉంటే ఈ సమస్యలేవీ వచ్చేవి కావు.

విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా 1980లోనే 2 వేల ఎకరాలు గంగవరం, దిబ్బపాలెం గ్రామాల భూములు విశాఖ స్టీల్‌కు కేటాయించడం జరిగింది. అందువల్ల మన దేశంలోని సముద్రతీరం ఉన్న ఏకైక స్టీల్‌ప్లాంట్‌గా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గుర్తింపు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గంగవరం పోర్టు నిర్మాణం ఆగిపోయింది. ఎగుమతులు, దిగుమతులు ఆనాడు విశాఖ పోర్టు ద్వారా జరిగేవి. రవాణా కోసం అదనంగా ప్రతి సంవత్సరం రూ. వందల కోట్లు ఖర్చు అయ్యేది. 1999లో బి.జె.పి. కేంద్ర ప్రభుత్వ కాలంలో కార్పొరేట్ల కళ్లు గంగవరం పోర్టుపై పడ్డాయి. 2004లో కేంద్ర బి.జె.పి ప్రభుత్వం దిగిపోయే ముందు గంగవరం పోర్టును ప్రైవేట్‌కు అప్పగించారు. నిర్వాసితులు, ప్రజల పోరాటంతో రెండు సంవత్సరాలకు పైగా గంగవరం పోర్టు నిర్మించడం ప్రైవేట్ వారికి సాధ్యం కాలేదు. 2006లో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పోలీసు కాల్పులు జరిపించి ఆ ఉద్యమాన్ని అణచివేశారు. ఆ పోరాటంలో సిపియం అగ్ర భాగాన నిలబడింది. వీరిపై ఏడు హత్యా ప్రయత్న నేరాలు మోపబడ్డాయి. సిపియం, సిఐటియు నాయకులు, కార్యకర్తలు 38 మంది 43 రోజులు సెంట్రల్ జైల్లో ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం గంగవరం పోర్టును డి.వి.ఎస్. రాజు, ఇతర వాటాదారుల నుంచి గౌతమ్ అదానీ బలవంతంగా లాక్కున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోని 11 శాతం వాటాలు కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అదానీని ఆహ్వానించి కారుచౌకగా బంగారు పళ్లెంలో పెట్టి హారతి కర్పూరంలా సమర్పించింది.

క్రోనీ క్యాపిటలిజం దేశంలో ఎక్కడో కాదు మన కళ్ల ముందే కనిపిస్తుంది. గంగవరం పోర్టుకు అత్యధిక లాభాలు రావాలంటే యూనియన్లు ఉండరాదనే ప్రపంచ బ్యాంకు సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నారు. కార్మిక సంఘాలు పెట్టుకోవచ్చని భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులుగానీ, కార్మిక చట్టాలు గానీ అమలు చేయకూడదని గౌతమ్ అదానీ అదేశిస్తున్నారు. లేబర్ కోడ్స్ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించకపోయినా గంగవరం పోర్టులో అదానీ యాజమాన్యం కనుసన్నల్లో మాత్రమే సాగుతున్నాయి. మన దేశంలో మతతత్వ శక్తులతో కుమ్మక్కై కార్పొరేట్ పాలన సాగడానికి ఇదే ఉదాహరణ. గత పదేళ్లలో మోడీ అండతో అదానీ దేశ సంపదను దోచుకుంటున్నారు. అదానీ డొల్ల కంపెనీలు పెట్టడం, పన్నులు ఎగ్గొట్టడం, బ్యాంకుల బాకీలు మాఫీ చేయించుకోవడం లాంటి అక్రమ పద్ధతుల్లో మోడీ అండతో ప్రపంచ కుబేరుడుగా ఎదిగాడు. అన్ని ప్రభుత్వ పోర్టులను స్వాధీనం చేసుకోవడానికి చట్టాలు మార్చి రంగం సిద్ధం చేశారు.

అదానీ యాజమాన్యం భారత రాజ్యాంగానికి అతీతమైనదా! భారత స్వాతంత్ర్యానికి ముందే 1926లో కార్మికవర్గం పోరాడి ఏడుగురు సభ్యులు ఉంటే సంఘం పెట్టవచ్చని ట్రేడ్ యూనియన్ చట్టాన్ని సాధించుకుంది. స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగం సంఘం పెట్టుకోవడాన్ని ప్రాథమిక హక్కుగా ప్రకటించింది. కార్మికులు, కర్షకులు, వెనకబడిన దళితులు, గిరిజనులు, మేధావులతో సహా ఎవరైనా సంఘం పెట్టుకునే హక్కు సాధించున్నాం. కానీ నేడు శ్రామిక వర్గాన్ని సంఘాలు పెట్టుకోవద్దని కార్పొరేట్ యజమానులు శాసిస్తున్నారు. దానికి పాలకులు వంత పాడుతున్నారు. ప్రాథమిక చట్టాన్ని కాపాడుకోవడానికి నేడు కార్మికవర్గం తిరిగి భారీ పోరాటాలకు సిద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కార్పొరేట్ కంపెనీలు సంఘాలు పెట్టిన చోట అంతర్గత కార్మికులతోనే మాట్లాడతామంటున్నారు. సంఘాల బయటి నాయకులతో మాట్లాడటానికి నిరాకరిస్తున్నారు. ఇది చట్ట వ్యతిరేకం. ట్రేడ్ యూనియన్ చట్టంలో నాయకత్వం వహించే ఆఫీసు బేరర్లలో సగం మంది బయట వారు ఉండవచ్చని స్పష్టంగా ఉంది. భారత కార్మికోద్యమంలో ప్రారంభ దినాల్లో కార్మిక సంఘాలకు జాతీయ నాయకులే ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు. టాటా స్టీల్ ప్లాంట్‌కు గౌరవాధ్యక్షులుగా సుభాష్ చంద్రబోస్, రైల్వే కార్మిక నాయకుడుగా జ్యోతిబసు, చిట్టివలస జూట్‌మిల్ గౌరవాధ్యక్షుడుగా వి.వి.గిరి (పూర్వ దేశాధ్యక్షుడు), ఇంకా అనేక మంది ఇదే కోవలో పని చేశారు. సాధారణ కార్మికులను బెదిరించి యాజమాన్యం లొంగదీసుకోవచ్చు. బయటి నాయకులకు ఉద్యోగాలు పోతాయనే భయం ఉండదు. నిర్భయంగా మాట్లాడవచ్చు. కానీ నేడు కార్పొరేట్లు బయటి నాయకులు లేకుంటే యూనియన్లు లేనట్లే అనే పరిస్థితి కల్పించారు. గత 30 యేళ్లలో సరళీకరణ విధానాల ప్రభావంతో కార్పొరేట్ కంపెనీలు, ఎస్.ఇ.జెడ్. లలో సంఘాలే పెట్టనివ్వడం లేదు. సంఘం పెడితే సాధారణ కార్మికులను పని నుంచి తొలగిస్తున్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్లకు అండగా ఉంటున్నాయి. కోర్టులకు వెళ్లినా సంవత్సరాలు తరబడి జాప్యం అవుతున్నది. అందుకే కార్మికవర్గం ఐక్యంగా పోరాటాలు నడపడం తప్ప మరో మార్గం లేదు.

/వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి /

కవిత్వం

ఏదో ఒక రోజు...!

రెక్కలు విరుచుకున్న కష్టం
కన్నీటితోనే అంతం కాదు
ఏదో ఒకరోజు
అలలై ఎగసిపడుతుంది.

ముడుచుకున్న కాలు
అలానే ముడుచుకుని పోదు
ఎప్పుడో ఒకసారి
గెలుపు వైపు పరిగెడుతుంది.

కట్టేసుకున్న మౌనం
అలానే కట్టై కాలిపోదు
ఎప్పటికైనా సరే
అన్యాయాన్ని బద్దలుకొడుతుంది.

ఏదో ఒకరోజు
బడుగుల బరువు
తేలికైపోతూ కదులుతుంది
వెలుగు రేఖలా విచ్చుకుంటూ
విజయానికి వారసత్వమౌతుంది.

తొక్కబడిన ప్రతిదీ
పాతాళాన్ని ముద్దాడదు
ఎక్కడో ఒక చోట
విస్ఫోటనమై విజృంభిస్తుంది.

రాజకీయ బొమ్మవై
ఎల్లకాలం ఆడుతూ వుండిపోవు
ఏనాటికైనా బతుకు చిత్రానికి
మెరుగులద్దే మెరుపవుతుంది.

అంచనాలన్నీ
మంచమెక్కి కూతెయ్యలేవు
ఏదో ఒక సమయంలో
జీవన రాగానికి పల్లవిగా
నిరంతరం ఆలపిస్తుంది.

ఏదో ఒకరోజు
బడుగుల ఆశాజ్యోతులు
లోకాన్ని వెలిగిస్తాయి
చీకటిని తరిమికొడతాయి.

- నరెడ్డుల రాజారెడ్డి,
9666016636

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్ రూ.2900 కోట్ల పెట్టుబడులు



న్యూఢిల్లీ : బెంగళూరు కేంద్రంగా పని చేస్తోన్న ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో అల్ఫాబెట్‌కు చెందిన గూగుల్ 350 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.2900 కోట్లు) పెట్టుబడులు పెట్టింది. దీంతో ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్ మైనారిటీ వాటాను పొందనుంది. అయితే ఎంత వాటా కొనుగోలు చేసిందనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించలేదు. ఫ్లిప్‌కార్ట్‌లో ప్రస్తుతం అమెరికాకు చెందిన వాల్‌మార్ట్ 85 శాతం వాటా కలిగి ఉంది.

ఈ దశలో ఇసిని ఆదేశించలేం

- పోలింగ్ కేంద్రాల వారీగా డేటా అప్‌లోడ్‌పై సుప్రీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికలు మధ్యలో ఉన్నందున ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఎన్నికల సంఘాన్ని (ఇసి) తాము ఆదేశించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన వెకేషన్ బెంచ్ ఉత్తర్వులు వెలువరించింది. పోలింగ్ కేంద్రాల వారిగా నమోదైన ఓట్ల వివరాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో సకాలంలో పొందుపర్చేలా ఆదేశించాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే ఎడిఆర్ లేవనెత్తిన అంశంపై ఎన్నికలు పూర్తయిన తరువాత సాధారణ ధర్మాసనం విచారణ చేస్తుందని పేర్కొంది. పోలింగ్ కేంద్రాల వారీగా వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చేందుకు ఎన్నికల సంఘం భారీ స్థాయిలో మానవ వనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందని బెంచ్ అభిప్రాయపడింది. ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతానికి ఇసిని పిటిషన్‌దారు కోరిన విధంగా ఆదేశించజాలమని స్పష్టం చేసింది. పోలింగ్ జరిగిన 48 గంటల్లోగా ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు పోలయ్యాయనే అంశంపై పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల డేటాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉంచేలా ఆదేశించాలని ఎడిఆర్ కోరింది. తాత్కాలిక ఆదేశాలు ఇవ్వాలని కోరింది. అయితే అలాంటి ఆదేశాలను తాము ఈ దశలో ఇవ్వలేమని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పోలింగ్ కేంద్రాల వారీగా సమాచారం అప్‌లోడ్ చేయడం గందరగోళానికి దారితీస్తుందని ఎన్నికల సంఘం పేర్కొన్న సంగతి విదితమే. కాగా ఇదే అంశంపై మరో పిటిషన్ కూడా 2019 నుంచి పెండింగ్‌లో ఉన్నట్టు కోర్టు ధర్మాసనం తెలిపింది.

రిసెర్చ్ స్కాలర్ అవార్డు అందుకుంటున్న బెజ్జం వైలా

న్యాయ సూత్రాలను విస్మరించకూడదు

- విట్ 7వ వార్షికోత్సవ సభలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి రవికుమార్
- పలువురు విద్యార్థులు, అధ్యాపకులకు అవార్డులు అందజేత

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

విద్యార్థులు న్యాయ సూత్రాలను విస్మరించకూడదని, అది సమాజానికి ఎంతో ప్రమాదకరమని సుప్రీం కోర్టు న్యాయమూర్తి సిటి రవికుమార్ తెలిపారు. అమరావతిలోని విఐటి వర్సిటీ 7వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌరవ అతిథులు సుప్రీం కోర్టు న్యాయమూర్తి సిటి రవికుమార్, మైక్రోసాఫ్ట్ డాటా ఫ్లాట్‌ఫాం డైరెక్టర్ అమిత్ చౌదరి, విసి డాక్టర్ జి విశ్వనాథన్ విశ్వవిద్యాలయ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అకాడమిక్ అవార్డులు 274 మందికి, ఎండోమెంట్ అవార్డులు 12, అధ్యాపక అవార్డులు 241, రీసెర్చ్ స్కాలర్స్ అవార్డులు 271 మందికి అందజేశారు. సభలో న్యాయమూర్తి రవికుమార్ మాట్లాడుతూ జీవితంలో అంకిత భావంతో పనిచేస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చుని, ప్రతి విద్యార్థి అంకిత భావంతో విద్యను అభ్యసించి మహోన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అకడమిక్, రిసెర్చ్ రంగాల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అమిత్ చౌదరి మాట్లాడుతూ ఆధునిక విద్యలో డేటా ప్లాట్‌ఫారమ్‌లు, సాంకేతికత కీలక పాత్ర గురించి తెలియజేశారు. మైక్రోసాఫ్ట్ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తూ విఐటి విశ్వవిద్యాలయం ఉన్నత విద్యలో చేస్తున్న కృషిని కొనియాడారు. విఐటి వ్యవస్థాపకులు, విసి జి విశ్వనాథన్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 27 శాతం మాత్రమే ఉందని, ఇది ఇంకా పెరగాల్సిన అవసరముందని పేర్కొన్నారు. విఐటి నాలుగు క్యాంపస్‌లలో 80 వేల మంది విద్యార్థులకుపైగా చదువుతున్నారని, అత్యుత్తమ విద్యా విధానాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యనందిస్తున్నామని, విద్యార్థులు సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. యూనివర్సిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించి వారి ఉన్నతవిద్యకు సహాయం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల సర్వీస్‌ను పూర్తి చేసిన 24 మంది అధ్యాపకులు, ముగ్గురు సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌వి కోటారెడ్డి, డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పిలను బదిలీ చేసిన చోటే హింసాత్మక ఘటనలు

- అధికారంలోకి రావడం ఖాయం : మంత్రి బొత్స

ప్రజాశక్తి - విజయనగరం టౌన్

ఎస్‌పి స్థాయి అధికారులను బదిలీ చేసిన చోటే హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. రాష్ట్రంలో తొమ్మిది ప్రాంతాల్లో ఇవిఎంలను ధ్వంసం చేశారని, వాటిపై టిడిపి నేతలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. విజయనగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో వైసిపి విజయం సాధించడం ఖాయమని, మళ్లీ అధికారంలోకి వస్తామన్న ఆత్మ విశ్వాసంతో ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. తమ పాలన నచ్చితే ఓటు వేయాలని అడిగిన నాయకుడెవ్వరూ ఇంతవరకూ లేరని, సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఒక్కరే అలా అడిగారని గుర్తు చేశారు. అనుకున్న దానికంటే ఎక్కువ ఓటింగ్ శాతం పెరిగిందని, తమ పట్ల ప్రజలు నమ్మకముంచి ఆశీర్వదించారని చెప్పారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో 2019 ఎన్నికల్లో గెలిచిన తొమ్మిది స్థానాల్లోనూ మళ్లీ విజయం సాధిస్తామనే నమ్మకంతో ఉన్నామన్నారు. జూన్ తొమ్మిదిన సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు.

సిఎస్‌ను తప్పించాలనే డిమాండ్ తగదు : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలింగ్‌కు ముందు విధ్వంసం సృష్టించేందుకు డిజిపిని బదిలీ చేయించుకుందని, టిడిపి ఇప్పుడు కౌంటింగ్ కేంద్రాల్లో ఉద్రిక్తతలను సృష్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి బదిలీకి కుట్రలు చేస్తోందని వైసిపి ఆరోపించింది. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి గౌతంరెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ప్రజాక్షేత్రంలో గెలవలేక కుట్రలు, హింసతో అధికారంలోకి వచ్చేందుకు టిడిపి, బిజెపి కలిసి పోలీస్ ఉన్నతాధికారులను బదిలీ చేయించి అల్లర్లు సృష్టించారని ఆరోపించారు. టిడిపికి ఎన్నికల సంఘం అండగా నిలవడం తగదన్నారు.

జగన్ ప్రభుత్వం కూలిపోతుంది : వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైసిపి అహంకార, అరాచక, హింసాత్మకమైన పాలనకు జూన్ 4న తెరపడుతుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్పష్టమైన మెజార్టీతో టిడిపి గెలవబోతుందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెలిపారు. బాక్సులు పగలగొడితే రీ పోలింగ్ అడగలేదని సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహన లేకుండా పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు. ఇంకా కొంతమంది అధికారులు జగన్ సేవలో తరించాలని తపన పడుతున్నారని, ఇకనైనా వారు బయటకు రావాలని అన్నారు.

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైసిపి హింసకు పాల్పడిందని టిడిపి ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ అన్నారు. పల్నాడు, తిరుపతి, చంద్రగిరి, నరసరావుపేటతోపాటు చాలాచోట్ల విధ్వంసం సృష్టించారని చెప్పారు. 307 కేసు పెట్టి ఉంటే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదన్నారు. పోలీసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిజిపి హరీష్‌కుమార్ గుప్తాను ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. పిన్నెల్లి అరాచకాలకు దళిత, గిరిజనులు సైతం ఇబ్బందులు పడ్డారని టిడిపి ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎం ధారునాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam – 20

OA 325 / 2024

Union Bank of India (Erstwhile Andhra Bank)
MID Corporate Branch, Guntur, Andhra Pradesh, Rep. by its Power of Attorney Holder cum Chief Manager .... Applicant
Versus
1. M/s. Idupulapadu Cotton Mills Pvt. Ltd.,
2. Kamepalli Brahma Naidu
3. Gorantla Ankamma Chowdary
4. Gottipati Ravi Kumar
5. Kamepalli Padmavathi
6. Gottipati Jhansi
7. Kamepalli Jyothi ..... Defendants
To,
D1 : M/s. Idupulapadu Cotton Mills Pvt. Ltd., Rep. by its **Managing Director Kamepalli Brahma Naidu,** S/o. (Late) Subba Rao, D.No. 206, Vijaya Cinema Hall Road, Ganapavaram (V), Nadendla Mandal, Chilakaluripet, Guntur District - 522619
D7 : Smt. Kamepalli Jyothi, W/o. Bandarupalli Rama Krishna, Address : Flat No. 203, D.No. 5-87-89, Rishi Enclave, Behind HDFC Bank, Lakshmipuram, Guntur, AP - 522007

SUBSTITUTE SERVICE OF SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1) Whereas the applicant has instituted the above application u/s 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act., 1993 against you for the recovery of a sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 24-06-2024 to answer the claim.

2. A copy of the application and annexure are to be collected on your appearance before the Tribunal.

3. If you intended to file any documents, you file the same with a list along with the written statement.

4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.

5. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the 20th day of May 2024

Signature of the Officer
Authorized to issue summons

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి ఆఫీస్ : డి.నెం.76-14-95/11, 1వ అంతస్తు, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం, గొల్లపూడి, విజయవాడ-520012. ఫోన్ : 0866-2975223, 76250 79223
ఇ-మెయిల్ : gollapudi@canfinhomes.com
CIN No.L85110KA1987PLC008699

ఉద్దేశించిన అమ్మకం నోటీసు
Under Rule 8 (6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002

టు
1) శ్రీ సాగల ఉమాకాంత్ (ఋణగ్రహీత 1), ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2, 2వ అంతస్తు, హదస్స టవర్స్ అపార్ట్‌మెంట్స్, ఎమ్‌విఆర్ హోటల్ దగ్గర, పోలీస్ కాలనీ, యనమలకుదురు, కృష్ణా జిల్లా-520007.
2) శ్రీమతి సాగల మల్లిక (ఋణగ్రహీత 2), ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2, 2వ అంతస్తు, హదస్స టవర్స్ అపార్ట్‌మెంట్స్, ఎమ్‌విఆర్ హోటల్ దగ్గర, పోలీస్ కాలనీ, యనమలకుదురు, కృష్ణా జిల్లా-520007.

నెం.1 & 2 దిగువ ఆస్తుల తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి మీలో **నెం.1** కి చెందిన ఆస్తి పై గృహ ఋణం పొందినారు. సదరు ఋణం **తేది.28.02.2024** నాటికి ఎన్.పి.ఏ. అనగా నిరర్ధక ఆస్థిగా వర్గీకరించబడినది. అందుచే మీరు **తేది.04.03.2024** నాటి **డిమాండు నోటీసు** ప్రకారం బకాయి మొత్తం చెల్లించవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

బహిరంగ ప్రకటన
ICICI Bank
బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, శాల్ టవర్, ప్లాట్ నెం.23, నూ రోత్తక్ రోడ్, కరోల్ బాగ్, న్యూ ఢిల్లీ-110055
దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఎ తేది
1.	గాజర్ల శివ శంకర్/ ఉషా శంకర్ LBVRN00000927105) & ఎన్-2/130-సి-1, ప్రజ్ఞ నగర్, సుందర్‌పూర్, వారణాసి ఉత్తర ప్రదేశ్, వారణాసి-221010	అరాజి నెం.22, మౌజా నెవాడా, వార్డ్-నగ్వా, పరగణ దేహత్ అమానత్, తెహసీల్ & జిల్లా వారణాసి, ఉత్తర ప్రదేశ్-221005	30/04/2024 Rs. 1,12,474/-	05/01/ 2024

నోటీసు బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
తేది: మే 24, 2024
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

GRIHUM HOUSING FINANCE Apna Ghar. Apni Pehchan.
గ్రిహుమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీసు: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్కు, క్ర.సం. 79/1, గోరేపాడి, ముంధ్వా రోడ్, పూణా-411036.
అనుబంధం-4 (రూల్ 8(1) చూడండి)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, క్రింది సంతకందారు **గ్రిహుమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో పూనావాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది, 17 నవంబర్ 2023 నుండి గ్రిహుమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మారినది) (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఒరిజినల్‌గా జిఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ పేరున ఇన్‌కార్పొరేటెడ్) ఇందు తదుపరి పై కార్పొరేట్ / రిజిస్టర్ ఆఫీసు యొక్క సెక్యూర్డ్ క్రెడిటర్‌గా పేర్కొనబడును, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "సదరు చట్టం"గా పేర్కొనబడును) మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **21 మే, 2024న** క్రింది సంతకందారు **స్వాధీనం చేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులకు ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదు అనునది, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు మొత్తాలను మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. స్వాధీనంచేసుకొన్న ఆస్తి వివరాలు ఇందు దిగువ విధంగా ఉన్నవి.

క్ర సం.	రుణగ్రహీతల పేరు	ఆస్తి వివరణ	స్వాధీనతా తేది	చట్టబద్ద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసులో మొత్తాలు (రూ)
1.	అన్నవరపు శివ శంకర్, పావని కుమారి అన్నవరపు, అన్నవరపు వెంకటేశ్ గుప్త, అన్నవరపు దేవి రోహిని శివ పార్వతి.	అచంపేట, అచంపేట గ్రామపంచాయతి, అచంపేట మండలం, క్రోసూరు సబ్-డివిజన్, గుంటూరు జిల్లా, ఆం.ప్ర., పిన్‌కోడ్-522409 వద్ద డి.నం.320-బి2, డోర్ నం.3-89 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: వి. నాగ మల్లేశ్వర ఇతరుల ఆస్తి, పడమర: సిహెచ్. రామ జగన్నాథం ఆస్తి, ఉత్తరం: పెరుమల్ల పుల్లారావు, దక్షిణం: 30అ.ల అమరావతి నుండి అచంపేట రోడ్.	21/05/2024	07/03/2024	లోన్ నం. HF/0219/H/20/100058 రియలైజేషన్ వరకు వార్షికంగా 14.75% వడ్డీతోసహా 07.03.2024 నాటికి చెల్లించాల్సిన మొత్తాలు రూ.17,34,485 (రూపాయలు పదిహేడు లక్షల ముప్పై నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఐదు మాత్రమే)

ప్రదేశం: గుంటూరు, తేది: 25.05.2024
సం/- అధీకృత అధికారి, గ్రిహుమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడెను)

విశ్వసనీయత లోపించిన ఎన్నికల ప్రక్రియ

- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బిజెపి తీరు
- నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రచారాలు
- కాషాయపార్టీ తీరుపై రాజకీయ విశ్లేషకులు, మేధావుల ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లో ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు ముగియటానికి మరో రెండు దశలు మిగిలి ఉన్నాయి. ఏడు దశల ఎన్నికల్లో భాగంగా ఐదు ఇప్పటికే ముగిశాయి. అయితే, ఎన్నికలకు ముందు నుంచి ఇప్పటి వరకు జరిగిన ఘటనలు, నెలకొన్న పరిస్థితులు మాత్రం ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఈ సారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల తీరు, ప్రక్రియ విశ్వసనీయతను కోల్పోయిన విధంగా కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు, మేధావులు అంటున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఇది కనిపిస్తున్నదని కొన్ని ఘటనలను ఉటంకిస్తూ వారు చెప్తున్నారు. ముఖ్యంగా, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ బిజెపి ప్రచారాలు సాగించిందని అంటున్నారు.

ఎన్నికల సంఘం (ఇసి) కొన్ని విషయాల్లో వ్యవహరించిన విధానం ఆశ్చర్యం కలిగిస్తున్నదనీ, అధికార పార్టీ విషయంలో ఒకలా.. ప్రతిపక్షాల విషయంలో మరొకలా వ్యవహరిస్తున్నదనే ఆందోళనను రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో అవకతవకలకు వ్యతిరేకంగా పౌర సమాజం, ఎన్నికల సంఘం విజయవంతంగా ఉద్యమించాయి. అయితే, రాజకీయ పార్టీలు ఎన్నికలను ఉపందుకునే తాజా సానుభూతి గురించి ఆలోచించాయి. ఓటర్లకు నగదు, మద్యం ప్రవాహంతో పాటు.. నియోజకవర్గాలలో భావోద్వేగ ప్రచారాలు సాగించిన సందర్భాలూ కనిపించాయి. కొన్నిసార్లు అల్లర్లు కూడా జరిగాయి. పార్టీలు ప్రత్యర్థి కుల, వర్గ, మత కలయికలను విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నించాయి.పార్టీలు తమ వార్షిక నివేదికలలో వెల్లడించిన మొత్తాల కంటే ప్రచారానికి చాలా ఎక్కువ ఖర్చు చేయడం ప్రారంభించాయి.

మొదటి ఐదు దశల్లో ఇవి స్పష్టంగా కనిపించాయి. ఆధునిక దుష్ప్రవర్తనలు (అధికంగా ఖర్చు చేయటం, తప్పుడు సమాచారం, ద్వేషపూరిత ప్రసంగాలు వంటివి) కొనసాగాయి. కొన్ని చోట్ల బూత్‌లు స్వాధీనం చేసుకోవటం, ఓటర్లను బెదిరించటం వంటివి చోటు చేసుకున్నాయి. ఇక ఎన్నికల ముందు ముఖ్యమంత్రులను అరెస్టు చేయటం, తిరుగుబాటు వర్గాలు పార్టీ చిహ్నాలను కైవసం చేసుకోవటం, ఓటింగ్‌కు ముందే అభ్యర్థులను అప్రతిహతంగా విజేతలుగా ప్రకటించడం వంటి సంఘటనలను రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

ప్రతిపక్షాలపై అణిచివేతలు

మోడీ పాలనలో ప్రతిపక్షాలపై అణచివేతలు ఎక్కువయ్యాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఎన్నికలకు ముందు సీఎంలు, ఆయా రాష్ట్రాల మంత్రులు, కీలక రాజకీయ నాయకుల అరెస్టులు చోటు చేసుకున్నాయని అంటున్నారు. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలను రాజకీయంగా నిరోధించవచ్చనే ఆలోచనను బిజెపి చేసిందని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.

పార్టీల్లో చీలికలు

ఎఐఎడిఎంకె, ఎన్‌సిపి, శివసేన వంటి ప్రాంతీయ పార్టీల్లో చీలికలకు బిజెపి కుట్రలు పన్నిందని వారు చెప్తున్నారు. ఆయా పార్టీల్లో తనకు మద్దతుగా నిలిచే ఏదో ఒక వర్గానికి బాసటగా నిలుస్తూ.. తిరుగుబాటు వర్గాలకు ఎన్నికల గుర్తులు లభించేలా తెరవెనక ప్రయత్నాలను కాషాయపార్టీ గట్టిగానే చేసిందని వారు గుర్తు చేస్తున్నారు. అలాగే, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లాంటి పార్టీల ఖాతాను స్తంభింపజేసి ఆర్థికంగా దెబ్బతీయాలని మోడీ సర్కారు భావించి, తన ప్రయత్నాన్ని అమలుపర్చిందని చెప్తున్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని కొన్ని సీట్లలో ప్రత్యర్థి అభ్యర్థులు బలవంతంగా తప్పుకున్నారనీ, దీని వెనక కూడా బిజెపితో పాటు దాని అనుకూల హిందూత్వ శక్తుల ప్రయత్నాలు ఉన్నాయని విపక్షాలు బలంగా వాదిస్తున్నాయి.

ఓటరుపై అణచివేత

రాజకీయ పార్టీలనే కాకుండా ఓటరు పైనా తన కుయుక్తులను బిజెపి అమలు చేసిందని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఓటరు జాబితాల నుంచి పేర్లు తొలగించటం, ఓటర్లను బెదిరించటం, డబ్బులు విచ్చలవిడిగా పంచటం, మద్యాన్ని ఏరులా పారించటం ఇందులో భాగమని వారు చెప్తున్నారు. కొన్ని ప్రదేశాల్లోబిజెపి నాయకులు ఓటర్లను అడ్డుకున్నట్టు, తమకు ఓటు వేయకపోతే దాడులు చేసినట్టు కూడా కొన్ని వార్తలు వచ్చాయని వారు చెప్తున్నారు.

ఓటు.. తారుమారు

కొందరు పార్టీ కార్యకర్తలు ఒకటి కంటే ఎక్కువ ఓట్లు వేస్తున్నారని కొన్ని వార్త కథనాలు కూడా వచ్చాయి. ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు పోలింగ్ ఏజెంట్లు చెప్పిన వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయని అంటున్నారు.

ఇక బిజెపి మాత్రం ఒక అడుగు ముందుకేసి..మోడీ ఫోటోలతో ఓటరు స్లిప్పులు పంచిందని చెప్తున్నారు. కొన్నిబిజెపి అనుకూల సర్వే, వార్తా సంస్థలు ఒక ప్రత్యేక అజెండాతో కాషాయపార్టీకి అనుకూలంగా ఎగ్జిట్ పోల్ డేటాను విడుదల చేసి ప్రజలను ప్రభావితం చేశాయని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. ఈవీఎంలు, పోస్టల్ ఓట్లలో తప్పులు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా వైఫల్యం వంటి వాటిని కూడా ఎన్నికల ప్రక్రియపై విశ్వసనీయత లోపించటానికి కారణాలుగా రాజకీయవేత్తలు, మేధావులు ఉదహరిస్తున్నారు.

మోడల్ కోడ్ ఉల్లంఘనలు

ఎన్నికల నియమావళి కోడ్‌ను ఉల్లంఘిస్తూబిజెపి అనేక చర్యలకు దిగిందనీ, ముఖ్యంగా, ద్వేషపూరిత ప్రసంగాలు, అతిగా ఖర్చు చేయటం, పార్టీ ప్రచారానికి ప్రజా నిధుల వినియోగం, ఓటింగ్ రోజు కూడా ప్రచారం జరపటం వంటివి చేసిబిజెపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని వారు అంటున్నారు.

నేడు ఆరో దశ పోలింగ్

- ఎనిమిది రాష్ట్రాల్లో 58 లోక్‌సభ స్థానాలకు
- ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకు..
- 11.13 కోట్ల ఓటర్లు.. 1.14 లక్షల పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

ఆరో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 58 లోక్‌సభ స్థానాలకు నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ స్థానాల్లో 49 జనరల్, రెండు ఎస్టీ, ఏడు ఎస్సీ స్థానాలు ఉన్నాయి. 889 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. అలాగే ఒడిశాలో పోలింగ్ జరిగే 42 అసెంబ్లీ స్థానాల్లో 31 జనరల్, ఐదు ఎస్టీ, ఆరు ఎస్సీ స్థానాలు ఉన్నాయి. ఈ దశలో మొత్తం 11.13 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందులో 5.84 కోట్ల మంది పురుషులు, 5.29 కోట్ల మంది మహిళలు, 5120 మంది ట్రాన్స్ జండర్ ఓటర్లు ఉన్నారు. 8.93 లక్షల మంది 85 ఏళ్ల పైబడినవారు, 23.659 మంది వందేండ్ల పైబడిన వారున్నారు. 9.58 లక్షల మంది వికలాంగ ఓటర్లున్నారు. 1.14 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 184 మంది పరిశీలకులు ఉన్నారు. అందులో 66 సాధారణ, 35 మంది పోలీసు, 83 వ్యయ పరిశీలకులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2,222 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 2,295 మంది స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, 819 వీడియో సర్వేలెన్స్ టీమ్స్, 569 వీడియో వ్యూవింగ్ టీమ్స్ ఎన్నికల విధుల్లో ఉన్నాయి. 927 అంతరాష్ట్ర, 257 అంతర్జాతీయ సరిహద్దుల చెక్ పోస్టల వద్ద తనిఖీలు ఏర్పాటు చేశారు. 20 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసినట్లు ఇసి తెలిపింది.

ప్రజ్వల్ రేవణ్ణకు విదేశాంగ శాఖ షోకాజ్ నోటీస్

న్యూఢిల్లీ : జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు కేంద్ర విదేశాంగ శాఖ శుక్రవారం షోకాజ్ నోటీసు జారీ చేసింది. లైంగిక వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నందున దౌత్య పాస్‌పోర్టు ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి స్పందనగా విదేశాంగ శాఖ ఈ నోటీసులు జారీ చేసింది. ప్రజ్వల్ రేవణ్ణ ప్రస్తుతం జర్మనీలో ఉన్నట్లు భావిస్తున్నారు. రేవణ్ణ దౌత్య పాస్‌పోర్టును రద్దు చేసే ప్రక్రియలో భాగంగానే ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈమెయిల్ ద్వారా షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఈ దౌత్య పాస్‌పోర్టును రద్దు చేస్తే ప్రజ్వల్ విదేశాల్లో ఉండటం చట్టవిరుద్ధమవుతుంది. అలాగే తను ఉంటున్న దేశంలో చట్టపరమైన చర్యలను ప్రజ్వల్ ఎదుర్కొవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజ్వల్ తాత, మాజీ ప్రధాని దేవెగౌడే అతడిని విదేశాలకు పంపించినట్లు కనిపిస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విమర్శించారు. ప్రజ్వల్‌ను లొంగిపోవాలని హెచ్చరిస్తూ దేవెగౌడ చేసిన ప్రకటనపై స్పందిస్తూ సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు.

యోగీ పాలనలో బ్రాహ్మణులపైనా వేధింపులు : మయావతి

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వ పాలనలో పెత్తందారి కులాల్లోని పేదల పరిస్థితి కూడా ఏమాత్రం మెరుగ్గా లేదని బిఎస్‌పి అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మాయావతి ఆందోళన వ్యక్తం చేశారు. మిర్జాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె ప్రసంగిస్తూ .. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాలనలో ప్రజలందరూ వేధింపులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా బ్రాహ్మణుల పరిస్థితి దారుణంగా ఉందని వాపోయారు. బ్రాహ్మణులు తీవ్ర వేధింపులకు గురువుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో హిందుత్వ ముసుగులో మైనార్టీలపై జరుగుతున్న దాడులు తారాస్థాయికి చేరుకున్నాయని చెప్పారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే బిజెపి అధికారాన్ని నిలబెట్టుకోలేదన్నారు.

గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన

- 200 మందికిపైగా ఇయు సిబ్బంది లేఖ

బ్రసెల్స్: గాజాలో మానవ హక్కుల ఉల్లంఘనపైయూరోపియన్ యూనియన్‌లోని వివిధ సంస్థలకు చెందిన 200మందికిపైగా సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. వారు ఈ మేరకు సంతకాలు చేసిన ఒక లేఖను ఇయు ఉన్నతాధికారులకు శుక్రవారం అందజేశారు. గాజాలో ఇజ్రాయిల్ ఊచకోత కోస్తుంటే యూరోపియన్ యూనియన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇయు తీసుకున్న వైఖరి శాంతిని పెంపొందించాలన్న దాని లక్ష్యానికి, విలువలకు పూర్తి విరుద్ధమని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

మొదట వంద మంది సంతకాలు సేకరించాలనుకుని బయల్దేరగా కొద్ది నిముషాల్లోనే 211 మంది ఆ లేఖపై వ్యక్తిగత స్థాయిలో సంతకాలు చేశారు. ఆ తరువాత ఆ లేఖను ఇయులోని ముగ్గురు ఉన్నతాధికారులకు పంపారు. అంతర్జాతీయ న్యాయస్థానం జనవరిలోలోనే ఇజ్రాయిల్‌ను హెచ్చరించినా అది ఖాతరు చేయలేదని, ఈ స్థితిలో ఇజ్రాయిల్ ను ఇయు వెనకేసుకురావడం దారుణమని వారు విమర్శించారు. నిబంధనాల ఆధారిత ప్రపంచ వ్యవస్థ గురించి మాట్లాడే నేతలు ఇప్పుడు ఇజ్రాయిల్ అన్ని నిబంధనలను అతిక్రమించి పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్నా నోరు మెదపడం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తెరువాత ఎన్నడూ లేని రీతిలో ఇజ్రాయిల్ మానణ హోమం సాగిస్తోందని, అన్ని అంతర్జాతీయ చట్టాలను అది తుంగలో తొక్కుతోందని వారు అన్నారు. ఆ లేఖను ది గార్డియన్ పత్రిక బయటపెట్టింది.

15 రోజుల్లో 50 మందికి పైగా మృతి

- చార్‌ధామ్ యాత్రపై అధికారుల వెల్లడి

డెహ్రాడున్ : ఉత్తరాఖండ్‌లో ఈ నెల 10న ప్రారంభమైన చార్‌ధామ్ యాత్రకు యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నారు. అయితే, అక్కడి ప్రతికూల పరిస్థితులను తట్టుకోలేక గత 15 రోజుల వ్యవధిలో 52 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ పాండే శుక్రవారం తెలిపారు. వీరిలో ఎక్కువమంది 60 ఏళ్లకు పైబడినవారేనని చెప్పారు. ఎక్కువ మంది గుండెపోటు కారణంగా చనిపోయినట్లు ఆయన తెలిపారు. గంగోత్రిలో ముగ్గురు, యమునోత్రిలో 12 మంది, బద్రీనాథ్‌లో 14 మంది, కేదార్‌నాథ్‌లో 23 మంది మరణించినట్లు పేర్కొన్నారు. 50 ఏళ్లకు పైబడి చార్‌ధామ్ యాత్రికులకు వెళ్లేవారు తప్పనిసరిగా వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. మార్గమధ్యంలోనూ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నామని, ఫిట్‌నెస్ సరిపోకపోతే ప్రయాణించవద్దని చెబుతున్నామని అన్నారు. అప్పటికీ యాత్రను కొనసాగించాలని భావిస్తే.. వారితో లేఖ రాయించుకొని ప్రయాణానికి అనుమతిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు 9,67,302 మంది యాత్రికులు చార్‌ధామ్‌ను సందర్శించినట్లు తెలిపారు. ఈ యాత్ర యమునోత్రి నుంచి మొదలై గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగుతూ బద్రీనాథ్ వద్ద ముగుస్తుంది.

మలాన్ని పంపిస్తే రూ.1.14 కోట్లు ఇస్తాం

- హ్యూమన్ మైక్రోబ్స్ కంపెనీ

న్యూయార్క్ : మలాన్ని (పూప్) పంపిస్తే ఏడాదికి రూ.1.4 కోట్లు చెల్లిస్తామని అమెరికాకు చెందిన హ్యూమన్ మైక్రోబ్స్ కంపెనీ ప్రకటించింది. అయితే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండే వారి నుంచే మలాన్ని తీసుకుంటామని స్పష్టం చేసింది. పూప్ ట్రాన్స్‌ప్లాంట్ (ఫెకల్ ట్రాన్స్‌ప్లాంట్) ప్రయోగాల కోసమే కంపెనీ ఈ ప్రకటన చేసినట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డోనర్ నుంచి సేకరించిన పూప్‌ను డ్రైఇస్, ఎలక్ట్రోలైట్ తదితర ప్రక్రియల్లో శుద్ధిచేస్తారు.

మల మార్పిడిని ఫెకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఎఫ్‌ఎంటి), స్టూల్ ట్రాన్స్‌ప్లాంట్, బాక్టీరియోథెరపీ లేదా పేగు మైక్రోబయోటా మార్పిడి అని కూడా అంటారు. ఎఫ్‌ఎంటి ప్రధానంగా సి.డిఫ్‌తో నిరంతర అంటువ్యాధుల చికిత్సకు ఉపయోగించబడుతుంది. జాగ్రత్తగా పరీక్షించబడిన దాత మలం నుండి ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను (మైక్రోబయోటా) తీసుకొని వాటిని గ్రహీత పెద్దప్రేగుకు బదిలీ చేయడం ద్వారా ఈ ప్రక్రియ పనిచేస్తుంది. మల మార్పిడిని సాధారణంగా కొలొనోస్కోపీ ద్వారా నిర్వహిస్తారు. అయినప్పటికీ, ఇది ఎగువ ఎండోస్కోపీతో కూడా నిర్వహించబడుతుంది.

బిజెపి తప్పుడు ప్రచారాలకు హద్దేముంది?

- నవీన్ పట్నాయక్ ఎద్దేవా

భువనేశ్వర్ : బిజెపి తప్పుడు ప్రచారాలకు హద్దేలేకుండా పోతోందని ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ శుక్రవారం విమర్శించారు. తన ఆరోగ్యంపైనా కాషాయ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని ప్రకటించారు. నవీన్ పట్నాయక్ అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఆయన స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని, ప్రతీ విషయానికి మాజీ వ్యక్తిగత కార్యదర్శి వికె పాండియన్‌పై ఆధార పడుతున్నారంటూ ఇటీవల బిజెపి నాయకులు పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. పాండియన్‌ను ముఖ్యమంత్రి బందీఖానా నుంచి విడిపించాలని రాష్ట్ర డిజిపికి లేఖ కూడా రాసారు. ఈ నేపథ్యంలో తాను ఆరోగ్యంగానే ఉన్నానంటూ, బిజెపి పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తోందని నవీన్ పేర్కొన్నారు. 'బిజెపి తప్పుడు ప్రచారానికి హద్దే లేకుండా పోతోంది. నేను పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు. నెల రోజులుగా రాష్ట్రమంతటా ప్రచారం చేస్తున్నాను' అని ఆయన మీడియాతో అన్నారు. బిజెపి ఆరోపణను పాండియన్ కూడా తీవ్రస్థాయిలో ఖండించారు. బిజెపి ఆరోపణలు చాలా దురదృష్టకరమని, ఇప్పటికైనా అసత్యాల బదులు ఎవైనా కొత్త ఆలోచనలు చేయాలంటూ బిజెపి నేతలకు ఆయన చురకలంటించారు.

అంబాలాలో ఘోర ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి

ఛండీగఢ్ : హర్యానాలోని అంబాలాలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. అంబాలా- ఢిల్లీ- జమ్ము జాతీయ రహదారిపై వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సు, మరో ట్రక్కు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని గాయపడినవారందరినీ అంబాలా కంటోన్మెంట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్ షహర్ నుంచి మినీ బస్సులో ఒకే కుటుంబానికి చెందిన 30 మంది వైష్ణోదేవి క్షేత్రానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సు అంబాలా వద్ద మరో ట్రక్కు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మరణించారు. మరో నలుగురు ఆస్పత్రికి తరలించేసరికి ప్రాణాలు కోల్పోయారు. మిగతా 20 మంది అంబాలా కంటోన్మెంట్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ట్రక్కు డ్రైవర్ పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

దూసుకొస్తున్న 'రేమాల్' తుపాను

- 26న అర్ధరాత్రి తీరం దాటే అవకాశం
- బెంగాల్, ఒడిషా, బంగ్లాదేశ్‌పై తీవ్ర ప్రభావం

న్యూఢిల్లీ/కొల్‌కతా : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 24 గంటల్లో (ఈ నెల 25న) తుపానుగా మారి అనంతరం తీవ్ర తుపానుగా మారనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) శుక్రవారం తెలిపింది. ఈ తుపానుకు 'రేమాల్'గా పేరు పెట్టినట్లు వెల్లడించింది. తుపాను ప్రభావంతో నైరుతి రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని, నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించినట్లు పేర్కొంది. రేమాల్ బంగాళాఖాతంలో ఈశాన్య దిశగా కదిలి పశ్చిమ బెంగాల్ సమీపంలో ఈ నెల 26న అర్ధరాత్రి దాటిన తర్వాత తీరం దాటే అవకాశముందని ఐఎండి అధికారులు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు ఒడిశా, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాలపై రేమాల్ తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మధ్య బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వెళ్లవద్దని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ తీరం పొడువునా భారత తీర ప్రాంత బలగాలు (ఐసిజి) ఇప్పటికే ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రభావిత ప్రాంతాల పరిధిలో ఉన్న నౌకాశ్రయాల్లో ప్రమాద హెచ్చరికలు కూడా జారీ చేశారు. రేమాల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై పెద్దగా ఉండదని, అత్యధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారి డాక్టర్ సునంద తెలిపారు. అయితే తుపాను ప్రభావం వలన ఈ నెల 25న అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, చిత్తూరు, విజయనగరం, మన్యం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా విశాఖ, కోనసీమ, గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. 25, 26 తేదీల్లో సత్యసాయి, వైఎస్ఆర్ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిస్తాయని అమరావతిలోని విపత్తుల నివారణ సంస్థ తెలిపింది. రైతులు, కార్మికులు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని హెచ్చరించింది.

రాజస్థాన్‌లో 'వేడి' రాత్రులు

జైపూర్ : రాజస్థాన్‌లో పగలే కాదు రాత్రుళ్లు కూడా వేడి గాల్పులు ఆందోళనాకరంగా ఉన్నాయి. "రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉన్నాయి" అని స్థానిక వాతావరణ కార్యాలయం శుక్రవారం తెలిపింది. "మే 23న రాష్ట్రంలోని బార్మర్‌లో అత్యధికంగా 48.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది" అని జైపూర్‌లోని మెట్ సెంటర్ తెలిపింది. గురువారం రాష్ట్రంలో హీట్ స్ట్రోక్ కారణంగా ఐదుగురు మరణించినట్లు నివేదికలు వచ్చాయి. ఖైర్తాల్ జిల్లాలో ఐదు నెమళ్లు కూడా చనిపోయాయని అధికారులు తెలిపారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. "గురువారం రాత్రి సిరోహిలో కనిష్ఠ ఉష్ణోగ్రత 27.9 డిగ్రీల సెల్సియస్, సికార్‌లో 29 డిగ్రీల సెల్సియస్, పిలాని (ఝుంఝును)లో 29.1 డిగ్రీల సెల్సియస్, అల్వార్‌లో 29.6 డిగ్రీల సెల్సియస్ నమోదైంది" అని మెట్ సెంటర్ తెలిపింది. రాష్ట్రంలోని చాలా చోట్ల 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తీవ్రమైన వేడిగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

ఓటెయ్యలేకపోతున్న వలసకార్మికుడు

- దశాబ్దాలుగా ఇదే దుస్థితి
- ఎన్నికల పండుగకు దూరంగా లక్షలాది మంది కార్మికులు
- ఆర్థిక అవసరాలే కారణం
- ప్రత్యేక నిబంధనలు రూపొందించాలని నిపుణుల సూచన

న్యూఢిల్లీ : దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరం కొనసాగుతున్నది. అన్ని వర్గాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ నాయకులను ఎన్నుకుంటున్నారు. కానీ, దేశంలోని వలసకార్మికుల విషయంలో మాత్రం ఓటు హక్కు వినియోగం జరగటం లేదు. తన స్వంత ఇంటికివేలాది కిలోమీటర్ల దూరానికి వచ్చి, తాత్కాలికంగా నివాసం ఉంటూ, పూట గడవటం కోసం శ్రమకోర్చే వలసకార్మికులు ఓటు హక్కుకు దూరంగా ఉంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని వలసకార్మికులు స్వంత ఇండ్లకు వెళ్లలేక ఎన్నికల పండుగలో భాగం కాలేకపోతున్నారు. ఈ సమస్య ఇప్పటి నుంచే కాదనీ, ఏండ్లుగా ఇది కనిపిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. " నేను పని వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లాను. నాది బీహార్‌లోని అరారియా. ఇంటిని వదిలి వెళ్లిన తర్వాత నేను 25 ఏళ్లలో ఏ ఎన్నికల్లోనూ ఓటు వేయలేదు" అని 51 ఏండ్ల వలస వ్యవసాయ కూలీ జబ్బార్ ఖాన్ అన్నాడు. జబ్బార్ ఖాన్ లాంటి వలసకార్మికులు లక్షలాది మంది ఇలాగే ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారని మేధావులు, విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం ప్రత్యేక నిబంధనలను రూపొందించాలని వారు సూచిస్తున్నారు.

దేశ అభివృద్ధిలో కీలకమైన కార్మిక వర్గం మొత్తం ఎన్నికలలో పాల్గొనటం ఒక సంక్లిష్ట సమస్యగా మిగిలిపోయిందని మేధావులు అంటున్నారు." చాలా మంది కార్మికులు తమ రోజువారీ వేతనాల ఖర్చుతో ఓటు వేయటానికి ఇష్టపడరు. కాబట్టి ఆర్థిక అవసరాలు తరచుగా పౌర విధులను అధిగమిస్తాయి" అని పాటియాలాకు చెందిన కార్మిక హక్కుల కార్యకర్త విజయ్ వాలియా అన్నారు. తన ఓటు హక్కును వినియోగించుకోవటానికి ఇంటికి తిరిగి వెళ్లటానికయ్యే ఖర్చు వలసకార్మికుడు భరించలేడనీ, ఇందుకు ఆర్థిక పరిస్థితులతో పాటు సమయాభావమూ ముఖ్యమైన కారణమని కార్మిక నాయకులు చెప్తున్నారు. "ఎన్నికల కంటే మా కుటుంబాన్ని పోషించటం ముఖ్యం. మేము పనిని వదిలి వెళ్లలేము" అని బీహార్‌లోని అరారియా జిల్లా సైద్‌పూర్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తుల బృందంలో ఒకడైన జబ్బార్ తెలిపాడు.

అయితే, కొన్ని పరిశోధనల ప్రకారం.. ఈ సమస్య కేవలం వ్యవసాయ కార్మికులకే పరిమితం కాదు. కూరగాయలు, ధాన్యం మార్కెట్లలో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మికులు, వివిధ ప్రయివేటు, ప్రభుత్వ రంగాలలో ఉపాధి పొందుతున్న వేలాది మంది ప్రజలు కూడా ఓటు వేయటానికి వారి స్వస్థలాలకు తిరిగి రావటానికి కష్టపడుతున్నారు. చాలా మంది కార్మికులు తమ ఓటు హక్కును ప్రస్తుత పని ప్రదేశాలకు బదిలీ చేసుకోలేదు. బీహార్, యూపీల నుంచి ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు నివాసితులు అత్యధికంగా వలస వెళ్లారని ఎన్నికల గణాంకాలతో వెల్లడైంది.

2011 జనాభా లెక్కల ప్రకారం.. భారత్‌లో 4.14 కోట్ల మంది అంతర్-రాష్ట్ర వలస కార్మికులు ఉన్నారు. ఇందులో 30 లక్షల మందికి పైగా యూపీ నుంచే ఉండటం గమనార్హం. 2020-21 సర్వే ప్రకారం.. 1.23 కోట్ల మంది అంతర్-రాష్ట్ర వలసదారులు, 5.2 కోట్ల మంది అంతర్గత వలసదారులు ఉంటే ఇందులోనూ యూపీ నుంచే అధిక వాటా ఉండటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ ఇ-శ్రమ్ పోర్టల్‌లో దేశ వ్యాప్తంగా 29.6 కోట్ల మంది అసంఘటిత కార్మికులు నమోదయ్యారు. వీరిలో దాదాపు 50 శాతం మంది కార్మికులు వారి స్వస్థలాలకు దూరంగా ఉపాధి పొందుతున్నారు. ఇది దేశంలోనే అత్యధికంగా యూపీలో 8.34 కోట్ల మంది కార్మికులను నమోదు చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం.. దేశంలో 41.4 కోట్ల మంది అంతర్-రాష్ట్ర వలస కార్మికులు ఉన్నారు. అయినప్పటికీ, వారి జనాభాపై తాజా గణాంకాలు లేవు. కానీ అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్‌ఓ) ఈ సంఖ్యను 45 కోట్లుగా పేర్కొన్నది. ఇది 2030 నాటికి 50 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసింది.

రాజకీయ పరిశీలకుడు, రాజకీయ శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ రామ్‌జీ లాల్ మాట్లాడుతూ.. "లక్షలాది మంది వలస కార్మికుల ఓటు హక్కును కోల్పోవడం భారతదేశ ప్రజాస్వామ్యంలో ఒక స్పష్టమైన సమస్య. ఎన్నికలలో పాల్గొనటం కంటే ఆర్థికపరమైన ఆవశ్యకతలు ప్రాధాన్యతను సంతరించుకున్నందున.. ఈ కార్మికులు ఓటు వేయకుండా నిరోధించే వ్యవస్థాగత అడ్డంకులను పరిష్కరించడం చాలా కీలకం" అని చెప్పారు. తమ నివాస స్థలం నుంచి ఓటు వేసేందుకు ప్రత్యేక హక్కులు ఉన్న కాశ్మీరీ వలసదారుల నమూనాలపై.. వలసదారులు ఓటు హక్కును వినియోగించుకునేలా ఈసీ ప్రత్యేక నిబంధనలను రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నారు.

88 సీట్లలో గతం కంటే భారీగా తగ్గిన ఓటింగ్

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు ఈ ఏడాది ఏడు దశల్లో జరుగుతున్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 20 వరకు ఐదు దశల్లో ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ దశల్లో జరిగిన పోలింగ్ శాతం విశ్లేషణ 2019లోని 409 సీట్లలో డేటాతో సరిపోల్చుకుంటే.. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గిందని కొన్ని సర్వేలు తెలిపాయి. ఈ ఎన్నికల్లో దాదాపు ఓటింగ్ శాతం తగ్గిందని తాజా సర్వేలు చెబుతున్నాయి. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి 88 స్థానాల్లో (సుమారు ఐదింటిలో ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో) తక్కువశాతం పోలింగ్ నమోదైందని సర్వేలు వెల్లడించాయి.

తక్కువ ఓటింగ్ శాతం నమోదవ్వడం, లేదా ప్రత్యేకించి కొన్ని స్థానాల్లో అసలు జాబితాలోనే తక్కువ ఓట్లు ఉండడం వంటివి పరిశీలిస్తే కొన్ని రాష్ట్రాల్లో తేడాలున్నాయి. ఉదాహరణకు కేరళలోని మొత్తం 20 స్థానాల్లో ఓటింగ్ శాతం తగ్గింది. అలాగే ఉత్తరాఖండ్‌లో కూడా మొత్తం ఐదు స్థానాల్లో తక్కువ ఓటింగ్ నమోదైంది. ఇక ఈ రాష్ట్రంలో కనీసం ఆరు స్థానాల్లో మూడింటిలో తక్కువమంది ఓటు వేశారు. అలాగే రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో దాదాపు సగం స్థానాల్లో ఓటర్ల సంఖ్య గతం కన్నా తగ్గిపోయింది. ఈ రెండు రాష్ట్రాల్లో కనీసం 90 శాతం స్థానాల్లో తక్కువ పోలింగ్ నమోదైంది. ఇక ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కూడా మూడొంతుల స్థానాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. అయితే హిందీ భాషా రాష్ట్రాల్లో కేవలం మూడింట ఒక వంతు సీట్లలో మాత్రమే 2019 కంటే తక్కువ ఓట్లను నమోదు చేశాయి.

గుజరాత్‌లో ఒక్కో స్థానంలో 25 శాతం మేర తగ్గిన పోలింగ్

గుజరాత్, పశ్చిమబెంగాల్‌లలో 2019 ఎన్నికలతో పోల్చితే దాదాపు అన్ని సీట్లలో తక్కువ పోలింగ్ నమోదైందని సర్వేలు తెలిపాయి. బెంగాల్లో ఓటర్ల సంఖ్య పెరిగినా కానీ పోలింగ్ శాతం మాత్రం ఆ రాష్ట్రంలో తగ్గింది. ఇక గుజరాత్‌లో నాలుగో వంతు స్థానాల్లో తక్కువ ఓట్లు పోలయ్యాయి. బీహార్‌లో చూస్తే 24కు గాను 21 స్థానాల్లో 2019 కంటే తక్కువ పోలింగ్ నమోదైంది. మహారాష్ట్రలో 48 స్థానాలకు గాను 20 స్థానాల్లో తక్కువ పోలింగ్ నమోదైంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. దేశవ్యాప్తంగా 2019 కంటే తక్కువ ఓటర్లు కలిగిన ఆరు స్థానాల్లో ఐదు మహారాష్ట్రలోనే ఉన్నాయి. వీటిల్లో పూణె, ముంబౌ సౌత్ నియోజకవర్గాలు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, తెలంగాణ, పశ్చిమబెంగాల్ 2019 కంటే ఈసారి తక్కువ ఓట్లు కలిగిన స్థానాలు లేవు. అయితే వాటిల్లో కొన్ని స్థానాల్లో తక్కువ ఓటింగ్ నమోదైంది. దేశంలో ఒక్క చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మాత్రం పోలింగ్ శాతంతోపాటు, తక్కువ ఓటర్ల సంఖ్య కలిగిన నియోజకవర్గాలు ఉన్నాయి.

ఒక్క నిమిషంలోనే అంతా జరిగిపోయింది

- రైసీ హెలికాప్టర్ ప్రమాదంపై సాంకేతిక నిపుణుల కమిటీ ప్రాథమిక నివేదిక

టెహ్రాన్: ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ కూలిపోవడానికి కారణాలపై మొదటి దర్యాప్తు నివేదికను ఇరాన్ శుక్రవారం విడుదలజేసింది. సాయుధ బలగాల జనరల్ అధ్యక్షతన సీనియర్ దర్యాప్తు అధికారులు, సాంకేతిక నిపుణులతో ఏర్పాటైన కమిటీ సోమవారం ఘటనాస్థలిని సందర్శించి అక్కడి ఆధారాలను సేకరించి విశ్లేషించింది. కమిటీ నివేదికను సాయుధ బలగాల జనరల్ ఇక్కడ విడుదల జేస్తూ, అంతా నిమిషంన్నరలోనే జరిగిపోయిందని చెప్పారు. ఆ హెలికాప్టర్ నిర్దేశించిన మార్గంలోనే వెళ్లిందని, ప్రమాదానికి గురయ్యేందుకు నిమిషంన్నర ముందు రైసీ హెలికాప్టర్ పైలట్ కాన్వాయ్‌లోని మిగతా రెండు హెలికాప్టర్ల పైలట్లను సంప్రదించాడని ఆ నివేదిక పేర్కొంది. హెలికాప్టర్ శకలాలపై బులెట్ తగిలిన జాడలెక్కడా కనిపించలేదు. కూలిపోయిన వెంటనే హెలికాప్టర్‌లో మంటలు చెలరేగాయి. పొగ మంచు అతి శీతల వాతావరణంవల్ల గాలింపు, సహాయక చర్యలు ఆ రోజు రాత్రంతా చేపట్టడానికి వీలులేకుండా పోయింది. డ్రోన్ల సహాయంతో ప్రమాద స్థలిని కచ్చితంగా గుర్తించగలిగాం. సోమవారం ఉదయం 5 గంటలకు కానీ సహాయక బృందాలు అక్కడికి చేరుకోలేకపోయాయి. హెలికాప్టర్‌లోని సిబ్బందికి, రాడార్ కేంద్రానికి మధ్య సంభాషణల్లో ఎలాంటి ఆందోళన వ్యక్తమైనట్టు లేదని ఆ నివేదిక తెలిపింది. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరిపిన మీదట మరిన్ని వివరాలు వెల్లడికావచ్చని తెలిపింది. హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన అధ్యక్షుడు రైసీ అంత్యక్రియలు గురువారం నాడు ఆయన స్వస్థలమైన మషాద్‌లో జరిగాయి.

ఎస్. రుత్విక్ రోషన్,
ఆర్.కె.ప్లాజా,
సజ్జపురం,
తణుకు.

బొమ్మలు

యస్ .రుక్సానా
9వ తరగతి
యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల
మహానంది

జి. లక్ష్మీ నాగేంద్ర,
9వ తరగతి,
కెఆర్ఆర్‌జెడ్‌పికె స్కూలు,
హెచ్ నిడమానూరు,
నాగులుప్పలపాడు,
ప్రకాశం జిల్లా.

బుజ్జిమేక

అనగనగా రామాపురంలో ఒక తెలివైన బుజ్జి మేక ఉండేది. అది ఒక రోజు మందతో కలిసి పక్కనే ఉన్న అడవిలోకి మేతకు వెళ్లింది. ఆ బుజ్జి మేకకు కాస్త అల్లరి ఎక్కువ. అందుకే మందతో కలిసి ఉండకుండా, అటు, ఇటూ గెంతుతూ అడవి లోపలికి వెళ్లింది. దాన్ని ఒక పెద్దపులి చూసింది. వెంటనే ముందుకు దూకింది. ఊహించని ఈ పరిణామానికి మేకపిల్ల గజగజా వణికిపోయింది. అయినా పులి ముందు ధైర్యం నటించింది. ఆపాయం నుంచి బయటపడటానికి ఉపాయంగా ఆలోచించింది.

'పెద్దపులి బాబాయ్, పెద్దపులి బాబాయ్... నేను నీకు, నాకు సంబంధించిన నాలుగు నిజాలు చెబుతాను. అవి నిజమేనని నువ్వు ఒప్పుకుంటే, ఈ ఒక్కసారికి నన్ను చంపకుండా వదిలేయాలి. సరేనా' అంది. 'ఏంటీ పెద్దపులినైన నాకు, మేకపిల్లవైన నీకూ సంబంధించిన నిజాలా, ఏంటో చెప్పు చూద్దాం' అంది కాస్త ఆసక్తిగా.

'ఏం లేదు బాబాయ్, 'నువ్వు నీతోటి పెద్ద పులులతో ఇవాళ నేనొక మేక పిల్లను చూశాను. కానీ దాన్ని చంపకుండా వదిలేశాను' అంటే అవి నమ్మవు. నిజమేనా?' అంది బుజ్జి మేక.

'అవును నిజమే' అంది పెద్దపులి.

'అలాగే నేను నా తోటి మేకల దగ్గరకు వెళ్లి ఈ రోజు నేనొక పెద్దపులికి చిక్కాను. కానీ అది ఏమీ చేయకుండా వదిలేసింది' అని చెబితే అవి అస్సలు నమ్మవు కదా!' అంది మేకపిల్ల.

'అవును' అని తలాడించింది పెద్దపులి.

'నేను నా తోటి మేకలకు ఈ విషయం చెప్పాలంటే నువ్వు నన్ను వదిలేయాలి కదా!' అంది బుజ్జిమేక. 'అవును' అంది పులి. 'మరి నేను వెళ్లిపోనా' అంది మేకపిల్ల. 'వెళ్దువు కానీ ఆ నాలుగో నిజం ఏంటో కూడా చెప్పు' అంది పెద్దపులి.

'బాబాయ్.. నీకు ఇప్పుడు ఆకలి లేదు. నువ్వు ఇందాకే ఏదో తిని ఉంటావు. అందుకే నేను కబుర్లు చెబుతున్నా, నన్ను చంపకుండా చక్కగా వింటున్నావు' అంది మేకపిల్ల. ఆ మాటలకు పెద్దపులి పెద్దగా నవ్వేసింది. తన ముందు ధైర్యంగా మాట్లాడుతున్న మేకపిల్లను చూసి ముచ్చటపడి, 'నిన్ను చంపనులే ఇక పో' అంది పెద్దపులి. 'హమ్మయ్య! గండం గడిచింది' అనుకుని బుజ్జిమేక అక్కడి నుంచి పరుగుపరుగున తన మందను చేరుకుంది.

- కె.మంజుల,
7వ తరగతి, ఏ.పీ మోడల్ స్కూలు,
ఎం తిమ్మాపురం, మహానంది పండలం,
నంద్యాల జిల్లా.

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా

వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.

మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com

– ఎడిటర్

JEEVANA జీవన the family

ఆమె ఆ ఇంటి ఇల్లాలు. భర్త, పిల్లల బాధ్యతల్లో రోజంతా తలమునకలై ఉంటుంది. అత్తమామల సపర్యలతో వారి ప్రేమానురాగాలు పొందాలనుకుని తహతహలాడుతుంది. అయినా అదేంటో ఆమె వంక కన్నెత్తి కూడా చూడరు ఆ ఇంటి వారు. కొడుకు పెళ్లామైనా, ఆమె వారికి పరాయిదే. మనుమలు, మనుమరాళ్లను కని, ఆ ఇంటి తరాలను మార్చే వారధి అయినా ఆమె ఒంటరిదే.. ఈ పరిస్థితి ఆమె ఒక్కత్తెదే కాదు. ఆ ప్రాంతంలో అనేకమంది మహిళలది. లింగనిష్పత్తిలో గణనీయమైన క్షీణదల వల్ల అక్కడ మహిళల సంఖ్య నశించిపోయి, వివాహానికి అమ్మాయిలు దొరకని పరిస్థితి ఉంది. హర్యానాలోని కొన్ని గ్రామాలు కొన్ని దశాబ్దాలుగా ఈ పరిస్థితికి అద్దంగా నిలుస్తున్నాయి. దీంతో అక్కడి పురుషులు, ఇతర రాష్ట్రాల నుంచి వధువులను కొనుగోలు చేస్తున్నారు. వివాహబంధంతో తీసుకొచ్చినా కోడలు స్థానం ఇవ్వని పరిస్థితి ఆ గ్రామాల్లో కనిపిస్తుంది. కనీస పౌరురాలిగా కూడా ఆమెని చూడరు. నిత్యం దొంగలా, దోపిడీదారురాలిగా చూస్తున్న ఇంటివాళ్లతో ఆమెకు అడుగడుగునా అవమానాలే!

కోడళ్ల గౌరవం కోసం ...

ఈ పరిస్థితి ఇంకెన్నాళ్లు? అని ప్రశ్నిస్తోంది ఊర్మిళ.

ఆమె ఓ బాధితురాలు. కొన్నేళ్లుగా కోడళ్ల గౌరవం కోసం పోరాడుతోంది. తాజాగా హర్యానా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి ప్రచార సభకు ఎదురుగా నిల్చొని నినాదాలు చేసింది. వారించిన సిబ్బంది నుండి విడిపించుకుని మరీ అక్కడే ఓ గుడారంలో తన 8 ఏళ్ల కూతురుతో విషణ్ణ వదనంతో తన గోడు వినిపించింది.

'మమ్మల్ని అవమానించడానికే ఇక్కడికే తీసుకువచ్చారా? మాకు ఎందుకు గౌరవం ఇవ్వడం లేదు? పెళ్లి చేసుకునే కదా తీసుకువచ్చింది. మరి ఎందుకు మర్యాద ఇవ్వరు?' అని ఆమె అడుగుతున్న ప్రశ్నలు అక్కడి గ్రామాల్లోని ఎంతోమంది మహిళలవి. అయినా ఆ ప్రశ్నలు అడిగే ధైర్యం వారికి లేదు. అసలు ఆ ఆలోచనలు వచ్చినా గ్రామంలో వారి పరిస్థితి మరింత దిగజారిపోతుంది. అందుకే వారందరి ప్రతినిధిగా తనొక్కతే గళమెత్తింది.

ఆడపిల్లల కొరత వల్లే హర్యానా గ్రామీణ పురుషులు బీహార్, పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి అమ్మాయిలకు ధర చెల్లించి మరీ కొనుక్కుంటారు. వీరిలో ఎక్కువ మంది బాల్యంలో వచ్చినవారే. ఆర్థిక పరిస్థితులు బాగోలేక పుట్టింటి కంటే అత్తింటిలో మెరుగైన జీవనం సాగించవచ్చని ఎన్నో కలలు కంటారు. కానీ, ఇక్కడి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. అందుకే 'వధువుల కొనుగోళ్ల ప్రక్రియను ఇకనైనా ఆపాలని, అప్పుడే తమకు గౌరవం దక్కుతుంద'ని ఊర్మిళ పోరాడుతోంది.

భర్తతో కలిసి ఊర్మిళ, హర్యానాలోని కర్సోలా గ్రామానికి 13 ఏళ్ల క్రితం చేరుకుంది. అప్పటికి ఆమెకు పెళ్లయి రెండేళ్లు. బీహార్ ఆమె స్వస్థలం. అత్తింటికి వచ్చిన రోజు ముఖం మీదే తలుపులు వేశారు. అక్కడికి దూరంగా ఓ ఇంట్లో ఆమెను ఉంచి భర్త రోజూ తన అమ్మానాన్న ఇంటికి వెళ్లి వచ్చేవాడు. ఆ ఇంట్లోకి రావడానికి ఊర్మిళకి అనుమతి లేదని తరచూ చెప్పేవాడు. ఇతర రాష్ట్రం నుండి వచ్చిన తనలాంటి కోడళ్ళందరిదీ ఇదే పరిస్థితని ఆమెకి నిదానంగా అర్థమైంది.

కూతురు పుట్టిన రెండేళ్లకే భర్త చనిపోయాడు. అప్పటి నుండి ఆమె పరిస్థితి మరింత దిగజారింది. భర్త చనిపోయి అత్తింటికి వచ్చిన ఊర్మిళకి

అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయి. 'ఆస్తిలో భాగం అడుగుతానని అత్తింటి వాళ్లు నాపై నిందలు మోపారు. ఇంట్లో ఏ వస్తువూ ముట్టుకోకూడదు. తనంతట తానుగా నీళ్లు తాగకూడదు. అన్నం తినకూడదు. వాళ్లు పెట్టినప్పుడే తినాలి. తాగాలి' అనే షరతులు పెట్టారు. పెద్ద మనుషుల్లో పెట్టి న్యాయం చెయ్యమని అడిగితే మూడు అడుగుల వెడల్పులో ఉండే ఓ చిన్న గదిని నా కోసం కేటాయించారు. అక్కడే తినాలి, పడుకోవాలి, వండుకోవాలి. బయటికి రాకూడదు. జైలు లాంటి నిర్బంధం అనుభవిస్తున్నాను. 'ఈ స్థితిలో మార్పు రావాలంటే, నాలాంటి వాళ్లందరికీ గౌరవం దక్కాలంటే ధైర్యం చేసి ప్రశ్నించాలి' అనుకున్నాను. ఆ ప్రయత్నం నాతోనే మొదలవ్వాలని మొదటి అడుగు వేశాను' అంటున్నప్పుడు ఆమె మాటల్లో నిండైన ఆత్మవిశ్వాసం తొణికిసలాడింది. ప్రస్తుతం ఆమె ఆ ప్రాంతంలో 'మోల్ కి బహు' పేరుతో పిలవబడుతోంది. 'కోడలి గౌరవం కోసం' అని తెలుగులో దానర్థం.

'నన్ను ఎప్పుడూ మా అత్తామామ, పేరు పెట్టి పిలవలేదు. 'బీహారియన్' అని పిలిచేవారు. మా ఇంటికి నాలుగిళ్లు అవతల, గుడీ నివసిస్తోంది. ఆమె కూడా నాలాగే ఇక్కడికి వచ్చింది. రోజూ రాత్రుళ్లు భర్త తెగ కొట్టేవాడు. బాగా తాగేవాడు. 'ఇద్దరు బిడ్డలు పుట్టినా నేను ఆ ఇంటికి, అతనికి పరాయిదానిగానే బతికాను. 'బాహర్‌కి బహూ' అని పిలిచేవారు' అని తన గోడు వినిపించింది గుడీ.

ఇలాంటి వారందరినీ ఒక్కతాటిపైకి తీసుకొస్తోంది ఊర్మిళ. కూరగాయల కోసం మార్కెటికి వెళ్లినప్పుడో, పని మీద బయటికి వచ్చినప్పుడో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కోడళ్లను గుర్తించి వాళ్ల ఫోను నెంబర్లు తీసుకుంటుంది. 'ముఖం కనపడకుండా దుపట్టా వేసుకుని, హర్యానా సాంప్రదాయాన్ని పాటిస్తున్నా, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళల ముఖాలను చూడగానే నేను పసి గట్టేస్తాను. నా గురించి పరిచయం చేసుకోగానే వాళ్లు పడుతున్న బాధలు ఏకరవు పెడతారు. న్యాయం చేయమని ప్రాధేయపడతారు. అలా ఇప్పటి వరకు కొన్ని వందల మందిమి ఓ బృందంలా తయారయ్యాం. మా పోరాటం, న్యాయంగా మాకు రావాల్సిన హక్కుల కోసం కాదు.. మమ్మల్ని గుర్తించమని, గౌరవించమని..' అని అంటోంది ఊర్మిళ.

2023లో వెలుగు చూసిన ఓ నివేదిక ప్రకారం హర్యానాలోని మొత్తం 22 జిల్లాల్లో 9 జిల్లాల్లో (రోహతక్, సిర్సా, ఫతేబాద్, సోనిపట్, యమున నగర్, జింద్, ఛర్ఖి దాద్రి) లింగ నిష్పత్తి దారుణంగా పడిపోయింది. మహిళల కొరత కారణంగా పురుషులు తమ డిమాండ్ల కోసం చాన్నాళ్ల క్రితమే 'రాండా యూనియన్లు' ఏర్పర్చుకున్నారు. 2014 ఎన్నికల్లో ఆ యూనియన్ ఓ నినాదాన్ని ముందుకు తీసుకువచ్చింది. 'బహు దిలావో, ఓటు పావో' (వధువును తీసుకురండి, ఓటు వేయండి). దీంతో అక్కడి పురుషులు హిందీ ప్రభావ రాష్ట్రాల్లో వధువుల కోసం జల్లెడ పట్టారు. పేద కుటుంబాలే లక్ష్యంగా వధువులను కొనుగోళ్లు చేయడం మొదలుపెట్టారు. అసలే ఆడపిల్లల పట్ల వివక్ష నిండిన సమాజంలో పరాయి రాష్ట్రం నుంచి వచ్చిన కోడళ్లను, సొంతవారిగా ఆ ఇళ్లే కాదు, ఆ సమాజం కూడా అంగీకరించడం లేదు.

ఊర్మిళ పోరాటం వారందరి కోసమే. తనలాంటి వేలాదిమందికి గౌరవం దక్కాలని తను రోడ్డెక్కింది. గొంతు చించుకుని అరుస్తోంది. ఆ అరుపులు అసెంబ్లీ దాకా వినిపిస్తున్నాయి. సమాజాన్ని ఆలోచింపజేస్తున్నాయి.

30 ఏళ్ల తర్వాత కేన్స్‌లో భారతీయ చిత్రం

రెడ్‌కార్పెట్‌పై 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రబృందం సందడి

కేన్స్ ఉత్సవంలో భారతీయ చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' పోటీలో నిలిచింది. ఈ ఉత్సవంలో ప్రధాన విభాగమైన 'పామ్ డి ఓర్' అవార్డుల కేటగిరీలో మలయాళీ చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' ఎంపికైంది. అయితే, ఏ స్థానం లభిస్తుందో ఇంకా తెలియదు. గురువారంనాడు ఈ సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా దర్శకురాలు పాయల్ కపాడియాతో పాటు నటీనటులు ఎర్ర తివాచీపై సందడి చేశారు. డ్యాన్సులు చేస్తూ ఫొటోలకు పోజులివ్వడం అక్కడున్నవారందరినీ ఆకట్టుకుంది. మధ్యతరగతి యువతుల జీవితాలు, వారి భావోద్వేగాలతో ముడిపడిన ఈ సినిమాకు కేన్స్‌లో విశేష ఆదరణ లభించింది. దాదాపు రెండు గంటల నిడివి ఉన్న ఈ చిత్ర ప్రదర్శన పూర్తయిన తర్వాత టీమ్‌కు స్టాండింగ్ ఒవేషన్ దక్కింది. అందరూ లేచి నిలబడి చప్పట్లతో అభినందించారు. పాయల్ కపాడియా దర్శకత్వం వచ్చిన తొలి ఫీచర్ సినిమా ఇదే కావడం విశేషం. అంతకుముందు ఆమె తెరకెక్కించిన డాక్యుమెంటరీ 'ఏ నైట్ ఆఫ్ నోయింగ్ నథింగ్'.. 2021 కేన్స్ ఉత్తమ డ్యాకుమెంటరీగా అవార్డు అందుకుంది. ఈ వేడుకల్లో భారత్ నుంచి ఓ ఫీచర్ ఫిల్మ్ పోటీలో నిలవడం 30 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. 1994లో 'స్వహం' సినిమా 'పామ్ డి ఓర్' కేటగిరీలో పోటీ పడింది. తాజాగా 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'తో పాటు యోర్గోస్ లాంతిమోస్, మెగాలోపోలిస్, ఓహ్ కెనడా, బర్డ్, అనోరా తదితర చిత్రాలు బరిలో నిలిచాయి. వీటిలో విజేతను శనివారం ప్రకటించనున్నారు.

భారతీయ షార్ట్ ఫిలింకు మొదటి బహుమతి

భారత్‌కు చెందిన 'సన్‌ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్ టు నో' షార్ట్‌ఫిలిం 2024కు గాను ఉత్తమ షార్ట్‌ఫిలిం బహుమతిని సొంతం చేసుకుంది. చిదానంద ఎస్ నాయక్ తెరకెక్కించిన ఈ చిత్రం వివిధ భాషలకు చెందిన 17 చిత్రాలతో పోటీ పడింది. ప్రపంచవ్యాప్తంగా 555 ఫిల్మ్ స్కూల్స్ నుంచి 2,263 మంది దరఖాస్తుదారులు ఇందులో పోటీ పడ్డారు. 16 నిమిషాల పాటు నిడివితో ఉన్న ఈ షార్ట్ ఫిలింను కన్నడ జానపద కథ ఆధారంగా తెరకెక్కించారు. ఇదే విభాగంలో బన్నీహుడ్' అనే యుకె చిత్రానికి మూడో బహుమతి లభించింది. ఈ చిత్రాన్ని మీరట్‌లో జన్మించిన భారతీయ చిత్ర నిర్మాత మహేశ్వరి రూపొందించారు. ఉత్తమ షార్ట్ ఫిలిం అవార్డును గెలుచుకున్న టీమ్‌కు 1500 యూరోలు, మూడో స్థానానికి 7,500 యూరోలు అందించారు. ఈ రెండు షార్ట్ ఫిలిం టీమ్‌కు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఫ్రాన్స్‌లో 76వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. యావత్తు సినీ పరిశ్రమ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ చిత్రోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి.

జూన్ 7న 'మనమే'

శర్వానంద్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మనమే'. ఈ సినిమాను శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాలో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. శర్వానంద్ కెరీర్‌లో 35 వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా రిలీజ్ డేట్‌ని చిత్రబృందం తాజాగా ప్రకటించింది. జూన్ 7న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదలకాబోతుంది.

అజిత్‌కు జోడీగా నయనతార

తమిళ హీరో అజిత్‌కు జోడీగా హీరోయిన్ నయనతార నటించబోతున్నారు. ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్న 63వ చిత్రంగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో అజిత్ త్రిపాత్రాభినయం చేయబోతున్నారు. హీరోయిన్లుగా శ్రీలీల, సిమ్రాన్, మీనా పేర్లు ఇప్పటివరకు వినిపించాయి. తాజాగా నయనతార పేరు తెరపైకి వచ్చింది. జూన్‌లో జరిగే తొలి షెడ్యూల్‌లో నయనతార మూడు రోజులు పాల్గొనబోతున్నట్లుగా సమాచారం.

'విశ్వంభర'లో ఆషికాకు ఛాన్స్

హీరో చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లోకి తాజాగా మరో హీరోయిన్ ఆషికా రంగనాథ్ చేరింది. ఈమేరకు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. సోషియో ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఇంట్రవెల్ యాక్షన్ సీక్వెన్స్‌ని హైదరాబాద్‌లో చిత్రీకరించారు. ఈ భారీ షెడ్యూల్ తర్వాత చిరంజీవి ఈ సినిమా చిత్రీకరణ నుంచి చిన్న విరామం తీసుకున్నారు. తాజాగా మళ్లీ షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఆషికా రంగనాథ్ విశ్వంభరలో భాగం అవుతుందని మేకర్స్ ప్రకటించారు. ఆషికా ఇప్పటికే అమిగోస్, నా సామిరంగ చిత్రాలతో మెప్పించింది. పదికి పైగా కన్నడ చిత్రాల్లో ఆమె నటించింది. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 10న విడుదల కానుంది.

ఫైనల్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్

క్వాలిఫయర్-2లో రాజస్థాన్‌పై 36పరుగుల తేడాతో గెలుపు

క్లాసెన్
(50 పరుగులు)

చెన్నై: సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆరేళ్ల తర్వాత ఐపిఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. చిదంబరం స్టేడియం వేదికగా శుక్రవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన క్వాలిఫయర్- 2 మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్టు 36పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 175పరుగులు చేసింది. ఛేదనలో రాజస్థాన్ ఓపెనర్ జైస్వాల్(42) రాణించినా.. టామ్ కోహ్లెర్(10), కెప్టెన్ సంజు(10), రియాన్ పరాగ్(6) నిరాశపరిచారు. ఆ తర్వాత జురెల్ (56నాటౌట్) అర్ధసెంచరీతో మెరిసినా.. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ ఘోరంగా విఫలమయ్యారు. దీంతో రాజస్తాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్ల నష్టానికి 139పరుగులే చేసింది.

తొలుత ఫైనల్ బెర్తు ఖారారయ్యే పోరులో రాజస్థాన్ రాయల్స్ పేసర్ ట్రెంట్ బౌల్ట్(3/45), ఆవేశ్ ఖాన్(3/27), సందీప్ శర్మ(2/25) బౌలింగ్‌లో చెలరేగారు. తొలి ఓవర్లోనే సన్‌రైజర్స్ జట్టు స్టార్ బ్యాటర్ వికెట్ కోల్పోయింది. డేంజరస్ ఓపెనర్ అభిషేక్ శర్మ(12)ను బౌల్ట్ వెనక్కి పంపాడు. 13పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన సన్‌రైజర్స్‌ను రాహుల్ త్రిపాఠి(37) ఆదుకున్నాడు. బౌల్ట్, అశ్విన్ ఓవర్లలో అలవోకగా భారీ షాట్లు కొడుతూ బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో, రాజస్థాన్ జట్టు ఒత్తిడిలో పడేశాడు. ఈ క్రమంలో ఐదో ఓవర్లో బౌల్ట్ వేసిన స్లో బాల్‌కు త్రిపాఠి స్లిప్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన మర్‌క్రమ్(1) మరోసారి నిరాశపరిచాడు. అతడూ స్లిప్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 57కే మూడు వికెట్లు పడిన దశలో.. ట్రావిస్ హెడ్(34), హెన్రిచ్ క్లాసెన్(50)లు జట్టుకు ఆదుకున్నారు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు వీరు 42 పరుగులు జత చేశారు. ఈ జోడీని సందీప్ శర్మ విడదీసి హైదరాబాద్‌ను కష్టాల్లోకి నెట్టాడు. హెడ్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన నితీశ్ (5), అబ్దుల్ సమద్(0) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన షహ్‌బాజ్ అహ్మద్(18) చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్లాసెన్‌కు సహకారం అందించడంతో హైదరాబాద్ జట్టు 17 ఓవర్లు పూర్తయ్యేసరికి 150 పరుగులు చేసింది. ఆఖరి మూడు ఓవర్లలో భారీ షాట్స్ కొట్టాలనుకున్న దశలో క్లాసెన్ ఔటవ్వడం సన్‌రైజర్స్‌ను దెబ్బతీసింది. అవేశ్ ఖాన్ వేసిన 20వ ఓవర్లో ప్యాట్ కమిన్స్(5నాటౌట్), ఉనాద్కట్(5)లు 6 పరుగులే చేశారు. దీంతో హైదరాబాద్ 9 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. ఆదివారం జరిగే ఫైనల్లో సీజన్-17 టైటిల్‌కై కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనుంది.

స్కోర్స్(సంక్షిప్తంగా..)
సన్‌రైజర్స్ : 175/9(20 ఓవర్లలో)
(క్లాసెన్ 50, త్రిపాఠి 37, హెడ్ 36;
బౌల్ట్(3/45), ఆవేశ్ (3/27), సందీప్ (2/25)
రాజస్థాన్ : 139/7(20 ఓవర్లలో)
జైస్వాల్ 42, జురెల్ 56నాటౌట్;
షాబాజ్(3/23), అభిషేక్ శర్మ(2/24)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68